Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రీబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 281 | హైదరాబాద్ | సోమవారం 24 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## బీజేపీ 'సేవా సంకల్ప్ అభియాన్'

### మోదీ హయాంలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజెప్పాలి

### బీజేపీ శ్రేణులకు నబీన్ పిలుపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

నరేంద్ర మోదీ ప్రధానిగా 12 ఏళ్లు అందించిన సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజెప్పడమే తమ ప్రధాన లక్ష్యమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. ఢిల్లీలో శనివారం ప్రారంభమైన బీజేపీ జాతీయ కమిటీ సమావేశానికి కొనసాగింపుగా.. ఆదివారం పదాధికారుల విస్తృతస్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం

- మిగతా 2వ పేజీలో




# అన్ని విషయాలపై మాట్లాడతా!

### రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు

### కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శ.. ముగిసిన లండన్ పర్యటన


రాజకీయ కారణాలతోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలపై మాట్లాడతానని వెల్లడించారు. మూడ్రోజుల లండన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి...సోమవారం హైదరాబాద్ రానున్నారు. తన పర్యటన గురించి ముఖ్యమంత్రి 'ఎక్స్'లో స్పందించారు.

**హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

"అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిన అంశంపై బలమైన మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి హృదయ పూర్వక ధన్యవాదాలు. దేశ ప్రయోజనాల కోసం ఈ విషయంలో అండగా నిలిచిన పార్టీ, నాయకులు, ప్రజలకు ధన్యవాదాలు. లండన్‌లో షెడ్యూలు ప్రకారం సమావేశాలు, కార్యక్రమాలను ముగించా. కొన్ని గంటల్లో ముందస్తు షెడ్యూలు ప్రకారం బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. కేంద్రం రాజకీయ కారణాలతో అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున హైదరాబాద్ తిరుగు ప్రయాణమవుతున్నా" అని పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంలో భాగంగా ప్రపంచంలోని అత్యుత్తమ సంస్థలను తెలంగాణకు తీసుకు రావడమే పర్యటన ముఖ్య ఉద్దేశం. ఐవీలీగ్, ప్రపంచ అత్యున్నత సంస్థల నుంచి విద్య, నైపుణ్యాలు, శిక్షణ పొందాలనే యువత ఆకాంక్షలకు ఈ పర్యటన సమాధానంగా నిలిచేది. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తుపై రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి"అని సీఎం తెలిపారు.

విద్య, పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే కార్యక్రమాలను రాజకీయ లేదా పరిపాలన యంత్రాంగాలతో

- మిగతా 2వ పేజీలో





## ఢిల్లీలో ఒక్క రోజే 114 హెచ్1ఎన్1 కేసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

ఢిల్లీలో హఠాత్తుగా పెద్ద సంఖ్యలో హెచ్1ఎన్1(స్వైన్‌ఫ్లూ) కేసులు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 2,300 ఇన్‌ఫ్లుయెంజాఏ కేసులు నమోదయ్యాయి. వీటిలో హెచ్1ఎన్1 కేసులు 1,777 ఉన్నాయి. గురువారం ఒక్కరోజే ఏకంగా 114 హెచ్1ఎన్1 కేసులు బయటపడటం ఆందోళన రేకెత్తిస్తోంది. కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దంతో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మాస్క్‌లను ధరించాలని, జనసమ్మర్ధం ఉండే చోట్లకు వెళ్లవద్దని, పరిశుభ్రత పాటించాలని, వైద్యుల సలహా తీసుకోవాలని ప్రజలకు సూచించింది. ఈ విషయమై కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా తాజా పరిస్థితిపై సమీక్ష జరిపారు. హెచ్1ఎన్1 వైరస్ వ్యాప్తి, ఔషధాల లభ్యత వంటి వాటిపై వివరాలను ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను అడిగి తెల్సుకున్నారు. నిఘా, సన్నద్ధతపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో పెరుగుతున్న హెచ్1ఎన్1 కేసులపై ఇండియన్

- మిగతా 2వ పేజీలో



## మళ్లీ పార్లమెంట్ సమావేశాలు!

### రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడతారని ప్రచారం

### వర్షాకాల సమావేశాలను ఇంకా ప్రోరోగ్ చేయని ప్రభుత్వం


**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి, కీలకమైన బిల్లును ఆమోదింపజేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేసిన పది రోజుల తర్వాత కూడా సమావేశాలు ఇంకా అధికారికంగా ముగియలేదు. సాధారణంగా సభను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత అధికారికంగా ముగిసినట్లు(ప్రోరోగ్) నాలుగైదు

- మిగతా 2వ పేజీలో

## నాణ్యమైన యూనిఫారాలు కూడా ఇవ్వలేరా?

### ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫారాలపై హరీశ్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం నాణ్యమైన యూనిఫారాలు కూడా అందించలేని దుస్థితిలో ఉందని మాజీమంత్రి టి.హరీశ్‌రావు విమర్శిం చారు. రాష్ట్రంలోని పలు పాఠశాలల్లో యూనిఫా రాలు అందులేదని, అందిన చోట్ల కూడా కొలతలు సరిగ్గా లేకపోముడంతోపాటు కుట్లు ఊడిపోతున్నాయని ఆరోపించారు. ఉతికితే రంగులు వెలిసిపోతున్నాయన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు ఇవ్వాల్సి ఉండగా.. చాలాచోట్ల ఒక్క జత కూడా పూర్తిగా అందలేదని తెలిపారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా స్థానికంగా యూనిఫారాల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉండగా.. కమీషన్ల కోసం బడా కార్పొరేట్ల నుంచి నాసిరకం యూనిఫారాలు తెప్పించారని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న ప్రేమ తెలంగాణ చేనేత కార్మికులపై లేదని విమర్శించారు. 'మఫుత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు' అన్నదే ప్రభుత్వ విధానమా అని ప్రశ్నించారు. ఒకవైపు

- మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్ దగాపై సమరభేరి

### వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులైనా నెరవేర్చలేదు

### సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలు : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ ఇచ్చిన హామీలు, పాలనా వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరభేరికి సిద్ధమైంది. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీ సభ్యులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి, వంద రోజుల్లో వాటిని అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ వేయి రోజులు పూర్తయినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని కేటీఆర్ ఆరోపించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువత తదితర వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. ఆయా వర్గాలకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, పేరుకుపోయిన బకాయిల వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కేవలం హామీలు అమలు కాలేదనే అంశానికే పరిమితం కాకుండా, 1,000 రోజుల పాలనలో ప్రభుత్వం వివిధ రంగాల్లో ఎదుర్కొన్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, గ్రామాలు, వార్డు స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్

- మిగతా 2వ పేజీలో

# కమీషన్ల ప్రభుత్వం

### గత ప్రభుత్వం 15 శాతం, ఇప్పుడు 30 శాతం వసూళ్లు

- 22 ఏ ముసుగులో రియల్ ఎస్టేట్ దందా
- కుమ్ములాటలతో కాంగ్రెస్ సతమతం
- ఐదేళ్ల పాలనపై అనుమానాలు
- ఫీజు బకాయిలపై నేడు, రేపు దీక్ష
- సెప్టెంబర్ 17 నుంచి 'మోదీ సేవా సంకల్ప్ అభియాన్': రాంచందర్‌రావు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవి నీతి పాలనకు ప్రతీకగా మారిందని.గత ప్రభుత్వం 10నుంచి 15 శాతం కమీషన్లు తీసుకోగా, ప్రస్తుత సర్కార్ ఏకంగా 30 శాతం వసూలు చేస్తూ కమీషన్ల ప్రభుత్వంగా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు.



**హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**


కాంగ్రెస్‌లోని కొందరు పెద్దలు 22ఏ ముసుగులో రియల్ ఎస్టేట్ దందా సాగిస్తున్నారని మండిపడ్డారు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమవుతోందని, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ప్రభుత్వం పూర్తికాలం కొనసాగుతుందా? అనే అనుమానాలు ప్రజ ల్లో కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లా డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన, దోపిడీకి పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభు త్వం 'బ్రదర్స్ సర్కార్'గా మారి దోపిడీ చేస్తుందని ఆరోపించారు. 22 ఏ పేరుతో రియల్ ఎస్టేట్ రంగంలో

- మిగతా 2వ పేజీలో

# మళ్లీ పార్లమెంట్ సమావేశాలు!

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లోగా ప్రకటిస్తారు. కానీ, ఈసారి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఆదివారం ఉదయం వరకు వర్షాకాల సమావేశాల ముగింపునకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ జారీ కాలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఏప్రిల్ 20న ప్రోరోగ్ చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు, ప్రోరోగ్ చేస్తారు. 2029 పార్లమెంటరీ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని సవరించే బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురావచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదింపజేయడానికి బడ్జెట్ సమావేశాల సమయంలోనే ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేదు. ప్రభుత్వానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో బిల్లు వీగిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం కోరవచ్చన్న సంకేతాలు కనిపించాయి. వర్షాకాల సమావేశాలు ఇంకా అధికారికంగా ముగియని నేపథ్యంలో ఉభయ సభలను ప్రత్యేకంగా కొలువుదీర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడతారన్న ప్రచారం సాగుతోంది.



### డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేయడానికి కుట్రలు: జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అధికారికంగా ముగించడంలో జరుగుతున్న జాప్యం వెనుక కారణం ఏమిటని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ నిలదీశారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రత్యేక సమావేశంలో ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికీ మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా? అని ప్రశ్నించారు. లోక్‌సభ నిరవధిక వాయిదాకు, దాని అధికారిక ముగింపుకు మధ్య సాధారణంగా రెండు నుంచి నాలుగు రోజుల వ్యవధి ఉంటుందని గుర్తుచేశారు. అయితే వాయిదా, అధికారిక ముగింపు రెండూ ఒకే రోజున జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. గతంలో నిరవధిక వాయిదాకు, అధికారిక ముగింపుకు మధ్య చాలా వ్యవధి ఉన్నప్పటికీ అప్పటి పాలకులు ఎలాంటి కుట్రలు చేయలేదని పేర్కొన్నారు. ఈ మేరకు జైరామ్ రమేశ్ తాజాగా 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఈసారి లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేసి పది రోజులు గడిచినా, దాని అధికారిక ముగింపుపై ఇప్పటికీ ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. ఈ అసాధారణ జాప్యానికి కారణమేమిటి? అని అన్నారు. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేయడానికి అమిత్ షా కుట్రలు చేస్తున్నట్లు పరోక్షంగా అనుమానం వ్యక్తంచేశారు. లోక్‌సభ, రాజ్యసభ ఈనెల 13న నిరవధికంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వర్షాకాల సమావేశాలు అధికారికంగా ముగిసినట్లు ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు. సభను వాయిదా వేసే ప్రక్రియను తెలియజేయడానికి ఎం.ఎన్.కౌల్, ఎస్.ఎల్.షక్దర్ రచించిన 'ప్రాక్టీస్ అండ్ ప్రొసీజర్ ఆఫ్ పార్లమెంట్'పుస్తకంలోని ఒక పేజీ స్క్రీన్‌షాట్‌ను జైరామ్ రమేశ్ షేర్ చేశారు. ఆర్టికల్ 85(2) కింద రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పార్లమెంట్ సమావేశాలను అధికారికంగా ముగించడాన్ని ప్రొరోగేషన్ అంటారు. సభను ప్రోరోగ్ చేసే అధికారాన్ని వినియోగించేటప్పుడు రాష్ట్రపతి.. ప్రధానమంత్రి సలహా మేరకు వ్యవహరిస్తారు. రాష్ట్రపతికి సలహా సమర్పించే ముందు ప్రధానమంత్రి తన మంత్రివర్గాన్ని సంప్రదించవచ్చు. లోక్‌సభలో ప్రస్తుత సీట్ల సంఖ్యను 25 ఏళ్లపాటు స్తంభింపజేయాలని, 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.



## 'జనగణమన' మధ్యలోనే వెళ్లిపోయిన స్పీకర్

ఉన్నావ్: ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ సతీశ్ మహానా అనూహ్య చర్య వివాదానికి దారి తీసింది. శనివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న మహానా జాతీయ గీతం ఆలాపన పూర్తి కాకుండానే వేదిక దిగి, అక్కడి నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. ఉన్నావ్‌లోని ఎస్‌వీఎం ఇంటర్ కాలేజీలో జరిగిన సెమినార్‌కు ఆయన హాజరయ్యారు. పోలీసులు స్పీకర్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జనగణమన గీతాలాపన మొదలైంది. కొన్ని క్షణాల పాటు అక్కడే అటెన్షన్‌లో నిల్చున్న స్పీకర్ వెంటనే వెనుదిరిగి, వేదిక నుంచి కిందికి చేరుకున్నారు. అక్కడే సిద్ధంగా ఉన్న తన కారులో వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. వందేమాతరం పూర్తి ఆరు చరణాలకు బదులుగా గతంలో మాదిరిగానే రెండు చరణాలను మాత్రమే తాము ఆలపిస్తామంటూ కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబడుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం చీఫ్ సుప్రియా శ్రీనాథే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్.. బ్రిటిష్ ఇన్ఫార్మర్‌లు అని విరుచుకుపడ్డారు. 'గొప్ప బీజేపీ నేత, స్పీకర్ మహానా జాతీయ గీతం మధ్యలోనే ఎందుకు వెళ్లిపోయారు? కనీసం 52 సెకన్లు కూడా వేచి ఉండే సమయం ఆయనకు లేదా? జనగణమనను ఆయన అవమానించారు. మహానా క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

## కొండా సురేఖపై అధిష్ఠానానికి నివేదిక

- మంత్రి వైఖరి సరికాదని ఏఐసీసీకి తెలిపిన పీసీసీ
- వేటు వేయాల్సిందేనని ఢిల్లీకి పలువురి ఫిర్యాదు
- చిన్నారెడ్డిపైనా పార్టీ సీరియస్
- ఇద్దరిపై చర్యలకు అవకాశం !
- కొండాపై వేటు పడితే మంత్రివర్గంలోనూ మార్పులు?



హైదరాబాద్: పార్టీకి వ్యతిరేకంగా మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలి ఉందని.. వివాదానికి మరింత ఆజ్యం పోసేలా ఆమె వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అధిష్ఠానానికి పీసీసీ ఆదివారం తాజా నివేదిక పంపినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత అసత్య ఆరోపణలు చేస్తే వాటిని సురేఖ సమర్థించడాన్ని కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పుపట్టిన నేపథ్యంలో....'ఇది తనపై జరుగుతున్న కుట్ర' అని ఆమె లేఖ రాయడంతో వివాదం మరింత ముదిరింది. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేలా సుస్మిత మాట్లాడినా కొండా సురేఖ కనీసం ఖండించకపోగా, తనపైనే కాంగ్రెస్‌లో కుట్ర చేస్తున్నారని పార్టీ నేతలపై మరోసారి అభాండాలు వేయడం సరికాదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ), పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ(డీఏసీ) గట్టిగా భావిస్తున్నాయి. ఇదే విషయాన్ని ఏఐసీసీకి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పీసీసీ తాజాగా వివరించింది. ఇటు పీసీసీ నివేదికలు, ఎమ్మెల్యేల మీడియా సమావేశాలు, కొండా సురేఖ డీఏసీకి పంపిన లేఖలపై ఏఐసీసీ పెద్దలు అంతర్గత విచారణ చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరికొందరు రాష్ట్ర ముఖ్యనేతలతో ఏఐసీసీ నేతలు మాట్లాడి కొండా సురేఖ వ్యవహారశైలిపై వివరాలడిగినట్లు సమాచారం.

మంత్రిగా ఉంటూ తన కుమార్తెతో నేరుగా సీఎంపైనే ఆరోపణలు చేయించడం సురేఖకు ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ సుస్మిత ఇలాగే అసత్య ఆరోపణలు చేసినట్లు ఏఐసీసీకి పలువురు నేతలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు పలువురు కొండా సురేఖ దంపతులపై పార్టీకి ఫిర్యాదుచేసినప్పుడు కూడా క్రమశిక్షణ కమిటీ విచారణ చేసి సర్దిచెప్పిందని, అప్పుడు అలా వదిలేయడం వల్లనే ఇప్పుడు నేరుగా సీఎంపైనే దాడికి దిగారని ఒక ఎమ్మెల్యే తెలిపారు. వారిపై అప్పుడే క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి ఇక్కడి దాకా వచ్చి ఉండేదికాదని ఏఐసీసీకి, పీసీసీకి తాజాగా ఫిర్యాదు చేసినట్లు వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు తెలిపారు. తమ జిల్లాలోని ఏ ఒక్క ఎమ్మెల్యేతోనూ కొండా సురేఖకు పొసగడం లేదని, ఇక అభివృద్ధి పనులకు మంత్రిగా ఆమె ఎలా సహకరిస్తారని వారు ప్రశ్నించారు.

# కమీషన్ల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బిల్డర్లను వేధిస్తూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. 22ఏ భూముల సమస్యపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి, పోరాటాలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. కాంగ్రెస్‌లో అవినీతి కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కావడంతోనే పార్టీ నేతల్లో తీవ్ర అసంతృప్తి, అంతర్గత విభేదా లు నెలకొన్నాయని, రహస్య సమావేశాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలపై ప్రజలు విసుగుచెందారని, ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థ కుప్పకూలిందని.. విద్యార్థులు, యువత తీవ్ర ఆందోళనలో ఉన్నారని రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. 12,000 కోట్లకు చేరాయన్నారు. గత ప్రభుత్వం రూ. 8,000 కోట్ల బకాయిలు పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి మరో రూ.4,000 కోట్లు అదనంగా పెంచిందన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాయని, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని పేర్కొన్నారు. ఫీజు బకాయిలపై హైకోర్టు చీవాట్లు పెట్టినా పైసా విదల్చడం లేదని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమ, మంగళవారం రెండు రోజులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ తలపెట్టిన దీక్షకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిందన్నారు. ఇందుకు సంబంధించి పోలీసుల ద్వారా లెటర్ పంపిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. పోలీసుల ఆంక్షలకు భయపడేది లేదని, నిరాహార దీక్ష చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### రాహుల్‌కు రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదు

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఎన్నికల వేళ తెలంగాణ విద్యార్థులకు 'యూత్ డిక్లరేషన్' పేరుతో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్నాయని, ఆయుష్ విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం పోరాటం చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా విదేశాలకు పారిపోతూ, రోడ్లపై డ్రామాలు చేసే రాహుల్‌గాంధీకి దమ్ముంటే హైదరాబాద్‌కు వచ్చి విద్యార్థుల సమస్యలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ విద్యార్థులు రాహుల్‌గాంధీని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. జెన్‌జీ వంటి పదజాలాలు అర్బన్ నక్సల్స్, అల్ట్రా-లెఫ్ట్ భావజాలం సృష్టించినవని, దేశంలో ఉన్నది కేవలం 'యువ భారత్' మాత్రమేనని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

### నెల రోజులు సేవా కార్యక్రమాలు




ప్రధాని నరేంద్ర మోదీ 13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు ప్రధానిగా మొత్తం 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 17 (మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినం) నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామం, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 'మోదీ 25 సేవా సంకల్ప్ అభియాన్' పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాంచందర్‌రావు వెల్లడించారు. రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలతో పాటు పీఎం కిసాన్, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు వివరించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఢిల్లీ సమావేశంలో ప్రధాని మోదీ నాలుగు గంటల పాటు రాష్ట్ర నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేశారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సంస్థాగత పటిష్టతపై సూచనలు ఇచ్చారని రాంచందర్ రావు తెలిపారు.




## అన్ని విషయాలపై మాట్లాడతా!

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నట్లు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) యూఎస్ఏ, ఐవోసీ తెలంగాణ చాప్టర్‌లు ఒక ప్రకటనలో తెలిపాయి. దేశ యువత, రాష్ట్రాల అభివృద్ధిలో రాజకీయ వైరుధ్యాలకు కేంద్రం ముగింపు పలకాలన్నాయి. విద్య, సాంకేతిక, ఆవిష్కరణలు, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధికి తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆశయాలకు మద్దతు ఇస్తున్నట్లు ఐవోసీ యూఎస్ఏ స్పష్టం చేసింది. రాజకీయ అనుమతి నిరాకరించినా..తెలంగాణ ఆకాంక్షలను నిరాకరించలేరు..తెలంగాణ రైజింగ్ వేగం కొనసాగుతూనే ఉంటుందని వివరించింది. యూకే పర్యటన అనంతరం అమెరికా సందర్శించాలని సీఎం ప్రతిపాదించిన ప్రణాళికకు కేంద్రం అనుమతి నిరాకరణపై తీవ్ర విచారణ, ఆందోళన వ్యక్తం చేసింది. గుజరాత్ సీఎం అమెరికా పర్యటనకు అనుమతిచ్చి, తెలంగాణ సీఎంకు ఎందుకు నిరాకరించారని ఐఓసీ-యూఎస్ఏ వైస్‌ఛైర్మన్ జార్జ్ అబ్రహం ప్రశ్నించారు. అమెరికాలో రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు రాష్ట్రానికి చెందిన వేల మంది కొన్ని గంటల్లోనే పేర్లు నమోదు చేసుకున్నారని ఐఓసీ అమెరికా అధ్యక్షుడు మోహిందర్ సింగ్ గిల్జియాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ సమాల తెలిపారు. యూఎస్ పర్యటనలో న్యూయార్క్‌లో భారీ బహిరంగ సత్కారం, ప్రముఖ అమెరికన్ విద్యాసంస్థలతో ఉన్నతస్థాయి సమావేశాలున్నాయి. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో హైదరాబాద్‌ను విద్య, ఆవిష్కరణలు, నైపుణ్యాలు, పరిశోధనలకు ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ఆకాంక్షను ముందుకు తీసుకెళ్లడమే సీఎం పర్యటన ప్రధాన ఉద్దేశమని తెలంగాణ చాప్టర్ ఛైర్మన్ రామ్మోహన్ గాదుల, ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రెడ్డి గంగసాని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ యెల్మారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర వేముగంటి పేర్కొన్నారు."సీఎంకు అనుమతి నిరాకరించినా.. ఆయన ఆదేశాల ప్రకారం.. ప్రభుత్వ అధికారుల బృందం షెడ్యూలు ప్రకారం సమావేశాలు నిర్వహిస్తుంది. హార్వర్డ్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ), నార్త్ ఈస్టర్న్ విశ్వవిద్యాలయం, వర్జీనియా టెక్ వంటి సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేస్తుంది" అని వారు వివరించారు.

## ఢిల్లీలో ఒక్క రోజే 114 హెచ్1ఎన్1 కేసులు

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) స్పందించింది. ఈ కేసుల్లో కొత్త వేరియెంట్ ఏదీ బయటపడలేదని తెలిపింది. అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చింది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఇన్ఫ్లుయెంజా రకాలకు సిఫార్సు చేసిన వ్యాక్సిన్ రకాలు సరిగ్గా పనిచేస్తాయని పేర్కొంది.

## బీజేపీ 'సేవా సంకల్ప్ అభియాన్'

నిర్వహించారు. ఈ భేటీకి నితిన్ నబీన్ అధ్యక్షత వహించారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, గుజరాత్‌తో సహా ఏడు రాష్ట్రాల్లో జరగనున్న అత్యంత కీలకమైన అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంతోపాటు పలు సంస్థాగత అంశాలపై చర్చించారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు 'సేవా సంకల్ప్ అభియాన్'ను ఒక మహత్తర ప్రజా ఉద్యమంగా చేపట్టాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ హయాంలో పెను మార్పులు సాధించిన 'నయా భారత్'రూపురేఖలను, వాస్తవాలను, గణాంకాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. పేదల జీవితాల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులు, వేగంగా విస్తరించిన మౌలిక సదుపాయాలు, పేదరికం నుంచి కోట్లాది మంది బయటపడిన తీరు, ప్రపంచ వేదికపై భారత్‌కు దక్కుతున్న ప్రాధాన్యతను యువతకు తెలియజెప్పేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని స్పష్టం చేశారు. 'సేవా సంకల్ప్ అభియాన్'స్ఫూర్తిని దేశంలోని అన్ని మూలలకు, అన్ని సామాజిక వర్గాలకు చేరవేసేలా సమగ్ర కార్యాచరణను ఖరారు చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) బి.ఎల్.సంతోష్, జాతీయ ఉపాధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్‌లు, కొత్తగా నియమితులైన ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన యూనిఫారాలు కూడా ఇవ్వలేరా?

(మొదటి పేజీ తరువాయి)

చేనేత కార్మికుల ఉపాధికి గండి పడుతుండగా.. మరోవైపు విద్యార్థులకు నాసిరకం యూనిఫారాలు అందుతున్నా యన్నారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు, చేనేత కార్మికులకు ఉపాధి నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. నాసిరకం యూనిఫారాల వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష రేవంత్‌రెడ్డీ?

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడంలో సిబ్బందికి జీతాలు చెల్లించడంలోనూ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. 'ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష రేవంత్‌రెడ్డీ? ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆమేదన వింటే గుండె కలిచి వేస్తోంది. నెలల తరబడి జీతాల్లేకుండా సిబ్బంది ఎలా బతకాలి? పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, కుటుంబ ఖర్చులు ఎలా భరించాలి? ప్రతి నెలా 1వ తేదీకే వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయడం లేదు'అని ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని గొప్పగా ప్రకటించారని, అది ప్రకటనలకే పరిమితమైందని హరీశ్ ఆరోపించారు.

## కాంగ్రెస్ దగాపై సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాలనా వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. కొత్త తరానికి చేరువయ్యేలా సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగించి వినూత్న ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు సహా అన్ని స్థాయిల నాయకులు వారం రోజుల కార్యక్రమాల్లో పాల్గొని వాటిని విజయవంతం చేయాలని కేటీఆర్ కోరారు.



## నేడు ఆటోల బందును జయప్రదం చేయండి

### ఐ ఎఫ్ టి యు పిలుపు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 23**

టేకులపల్లి :ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం టేకులపల్లిలో24 నా జరుగు ఆటోల బందును జయప్రదం చేయాలని ఆటో కార్మికులు అందరూ పాల్గొనాలని తెలంగాణ ప్రగశీల ఆటో వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు టేకులపల్లి మండల నాయకులు ఎండి షఫీ, బానోత్ లక్ష్మణ్, మోహన్, ధరావత్ శ్రీను అన్నారు. ఆదివారం టేకులపల్లి బోడు రోడ్డు అడ్డాలో జరిగిన ప్రచారంలో వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కోరారు ఈవి ఆటోలను ఆర్టీసీ యాజమాన్యంకు అప్పగించాలనే ఆలోచనలను విరమించుకోవాలని ఇవి ఆటోలను ఆటో కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు న్యాయమైన ఆటో కార్మికుల ఒక్కరోజు ఆటోల బందుకు ఆటో కార్మికులు ప్రయాణికులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జార నవీన్. మోకాళ్ళ సురేష్ .సంతోష్ .కుమార్ మహేష్.చందర్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 23**

టేకులపల్లి : ఆదివారం ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ, గొర్యాతండా గ్రామం నందు లబ్దిదారి అశోక్ నూతన ఇందిరమ్మ ఇళ్ళు రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో,స్థానిక సర్పంచ్ బానోత్ పూల్ బంతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పొదల్లో చైనా ఇంజన్ కలకలం

- నారాయణపురంలో దొంగల భయం.. పోలీస్ నిఘా పెంచాలి

**అశ్వారావుపేట, ఆగస్టు 23, (ప్రజా తీర్పు)**

అశ్వారావుపేట మండలం నారాయణపురం కాలనీ డంపింగ్ యార్డ్ సమీపంలోని పొదల్లో అనుమానాస్పదంగా పడి ఉన్న చైనా ఇంజన్ లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది, శనివారం ఉదయం స్థానికులు గమనించి గ్రామ పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఆ ఇంజన్‌ను స్వాధీనం చేసుకుని భద్రత నిమిత్తం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ఈ చైనా ఇంజన్ దొంగల పనే అయి ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, రాత్రి వేళ రైతు పొలం నుంచి చోరీ చేసి తీసుకెళ్తుండగా ఎవరో చూసి ఉంటారని భయంతో పొదల్లో వదిలేసి పరారయ్యారని స్థానికులు చెబుతున్నారు, ఇటీవల కాలంలో నారాయణపురం పరిసర పొలాల్లో ఇంజన్లు చోరీకి గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. నారాయణపురం పరిధిలోని ఓ రైతు తన పొలం వద్ద ఇంజన్ పోయిందంటూ గత కొద్ది రోజులుగా వెతుకుతున్నట్లు సమాచారం, పంటలకు నీళ్లు పెట్టే కీలక సమయంలో ఇంజన్ చోరీకి గురైతే రైతు పడే కష్టాలు వర్ణనాతీతమని, వేల రూపాయలు పెట్టి కొన్న ఇంజన్ పోతే మళ్లీ కొనలేని పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఈ ఇంజన్ ఎవరిదైనా సంబంధిత రైతు వచ్చి ఆధారాలు చూపించి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తీసుకెళ్లాలని పంచాయతీ సిబ్బంది సూచించారు, అదే సమయంలో రాత్రి వేళల్లో గ్రామాలలో పోలీస్ నిఘా పెంచాలని, దొంగలను పట్టుకుని రైతులకు భరోసా కల్పించాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## కిష్టంపేటలో ఓటు సవరణ నోటీసుల పంపిణీ

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూరు మండల రిపోర్టర్) ఆగస్టు 23**

తాండూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్ 120లో ఓటు సవరణకు సంబంధించిన నోటీసులను ఆదివారం ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీూా) ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఓటు వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైతే సంబంధిత ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండలం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మొమీన్ ఆలీ, సేవాదళ్ బెల్లంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇందూరి గట్టయ్య పాల్గొన్నారు.

# సామాజిక, ప్రజా చైతన్యం కోసం కళాకారుల కలాలు, గళాలు ఉండాలి

- సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 23 (ప్రజా తీర్పు)**




సకల జనుల హితం కోసం, సామాజిక కోణంలో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం కళాకారులు తమ కళాలకు, గళాలకు పనిచెప్పాలని,కళాకారులు శిక్షణ ద్వారా తమ నైపుణ్యం పెంపొందించుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో రెండు రోజుల పాటు జరిగే తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారుల శిక్షణ శిబిరంను చాడ వెంకట రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ కాసుల కోసం కాదు ప్రజల కోసమని పాడే కళాకారులే ప్రజానాట్య మండలి కళాకారులని, అలాంటి కళాకారులు నిత్య విద్యార్థులుగా ఎన్నో విషయాలు తెలుసుకొని,పాటలు నేర్చుకొని పాడాలని అందుకు ఇలాంటి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కరీంనగర్ లో సెప్టెంబర్ 6 నుండి 8 వరకు జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల విజయవంతం కోసం కళాకారులు తమ వంతుగా కళారూపాలు ప్రదర్శించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కవ్వంపల్లి స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కటిక రెడ్డి బుచన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి రేగుంట చంద్ర శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్,వెంకటాచారి, రోంటాల శ్యామ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దుడ్డేల సమ్మయ్య, వరకోలు సదానందం, ఎజ్జ రాజయ్య, లక్ష్మీరాజం, ఆసాల రమ, ఇందిరా, లక్ష్మణ్, ఎర్రోజు శ్రీనివాస్, మోహన్, డప్పురాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 23 (ప్రజా తీర్పు)**



రాష్ట్ర సాధన కోసం నిజాయితీగా, స్వతంత్రంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం లేని వ్యక్తులను కాకుండా, ఉద్యమ సమయంలో ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజంగా పోరాడిన వారినే పారదర్శకమైన విధానంలో గుర్తించాలని కోరారు.

## ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్



**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 23 ధర్మపురి:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ దంపతులు ఆదివారం ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి జస్టిస్ శరత్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రత్న పద్మావతి, దేవస్థానం సూపర్ ఇంటెండెంట్ అల్వాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు సముద్రాల వంశీకృష్ణ, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్, స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాంనర్సింహ రెడ్డి, సబ్ ఇన్ స్పెక్టర్ సాధాకర్, రవీందర్, అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ అర్హత పరీక్షకు విశేష స్పందన...

**సిద్దిపేట ఆగస్టు 23 (ప్రజా తీర్పు)**



మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో కెసిఆర్ ఉచిత శిక్షణ శిబిరం లో త్వరలో ఉచిత కానిస్టేబుల్ శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది.. ఈ నేపథ్యంలో నేడు ఆదివారం రోజున జగ్జీవన్ రామ్ భవన్ లో శిక్షణ శిబిరం వారు శిక్షణ పొందెందుకు అర్హత పరీక్ష నిర్వహించారు.. ఈ అర్హత పరీక్ష లో దాదాపు వెయ్యి కి పైగా హాజరు అయ్యారు... అర్హత పరీక్షకు విశేష స్పందన వచ్చింది.. ఈ సందర్బంగా నిర్వహకులు నరేష్ మాట్లాడుతు హరీష్ రావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ శిక్షణ శిబిరం నిరుద్యోగ యువతి యువకుల కోసం ఉచితంగా ఇచ్చేందుకు ఏర్పాటు చేశారని, నిరుద్యోగర్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు... త్వరలో లోనే శిక్షణ శిబిరం ప్రారంభం కానుందని చెప్పారు..



## లచ్చగూడెం గడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి.జి ఎం ఈసం కృష్ణయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 23**

టేకులపల్లి :మండలం లచ్చగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గడ్డి చెరువులో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి జనరల్ మేనేజర్ జి ఎం ఈసం కృష్ణయ్యతో కలిసి బైక్ పై నేరుగా గడ్డి చెరువును స్వయంగా పరిశీలించారు.అనంతరం సింగరేణి జి ఎం ఈసం కృష్ణయ్య సహకారంతో, ఓపెన్ కాస్ట్ (రాజ) లో అందుబాటులో ఉన్న నీటిని తక్షణమే గడ్డి చెరువులోకి మళ్లించే విధంగా చర్యలు చేపట్టించారు. సింగరేణి జి ఎం తక్షణ స్పందనతో చెరువులోకి నీరు చేరే అవకాశం ఏర్పడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కనకయ్యకు జి ఎం కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని జి ఎం ఈసం కృష్ణయ్య హామీ ఇచ్చారని, రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, కోరం సురేందర్, సర్పంచ్ ఎదలపల్లి వెంకటేశ్వర్లు, కాలే ప్రసాద్ పాల్గొన్నారు.



## చిన్నతరహా పరిశ్రమలు నడుపుతున్న మహిళలకు ప్రభుత్వ ప్రోత్సాహం...

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 23.**

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పెట్ ఆదివారం మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్ మరియు కుటుంబ సభ్యుల ద్వారా పోలాస శివారు లో ఏర్పాటు చేసిన ఎద్దు గానుగ నూనె మహాలక్ష్మి స్పైసెస్ అండ్ ఫుడ్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలు యువత కొత్తగా ఆలోచన చేసి ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరుల ను చేయాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టింది అన్నారు. నేటి సమాజంలో నూతన సాంకేతికత ను జోడించి పాత పద్ధతుల గానుగ నునే ప్రజల ఆరోగ్య జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుందని, చాలా ఆహార కల్తీని ముఖ్యమంత్రి నియంత్రిస్తూ ఉన్నారని,మహిళల కు అనేక వ్యాపార అవకాశాలు అందించే విదంగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భారత దేశంలో వంట నూనె లు దిగుమతి చేసుకోవడం ద్వారా రూపాయి విలువ తగ్గింది అని అన్నారు. రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలు పండించే విదంగా ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు రౌతు గంగాధర్ అంకం సతీష్ నారాయణ నరేష్ గంగారెడ్డి జయరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

**సిద్దిపేట, ఆగస్టు 23 (ప్రజా తీర్పు)**



ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలిసారిగా తెలంగాణ ఉద్యమ కళాకారులను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ అనువోజు వెంకటేశం జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి శ్రీనివాస్ తో కలిసి అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ నుంచి దుద్దిమల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు సిద్దిపేటకు తరలివచ్చారని తెలిపారు.గతంలో కొంతమంది కళాకారులకు మాత్రమే సమాచారం అందించి, మిగతా వారిని విస్మరించేవారని అన్నారు. అయితే ఈసారి అందరు కళాకారులను భాగస్వామ్యం చేసి ప్రపంచ జానపద దినోత్సవాన్ని కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ నకిరేకంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ రాష్ట్ర ఉపాధ్యకలు జవ్వాజి ప్రవీణ్ రాష్ట్ర కార్యదర్శి దాసు పిన్నింటి రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమాపతి కుంచం శ్రీనివాస్ పిల్లిట్ల బుజంగం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ చిన్నగుండవెల్లి ప్రచార కార్యదర్శి రాజు చిన్నగుండవెల్లి గౌరఅధ్యక్షులు శ్యామ్ సుందర్ ఉపాధ్యక్షులు పాకాల భూపతి, రాజు, సంయుక్త కార్యదర్శులు ధనరేఖ బొల్లం, రాజేష్ సలహాదారులు ఇనుప సురేష్,శశిధర్ కోశాధికారి కందకట్ల రాజు, సూర్యావంశీ, రాజు, శ్రీనివాస్,రేణుక,స్వాతి,అనూష, భాగ్య,చిన్నగుండవెల్లి మల్లేశం తదితర కళాకారులు పాల్గొన్నారు.

# వినోబాభావే కాలనీలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 23**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వినోబాభావే కాలనీలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలను బస్తీ వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమై, ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసుకొని నెత్తిన ఎత్తుకొని, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. బోనాలతో వచ్చిన మహిళలు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకొని, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల మధ్య మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు సైతం ఆటపాటలతో సందడి చేస్తూ వేడుకల్లో భాగస్వాములయ్యారు. పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడగా, మహిళలు, యువత, చిన్నారులు, బస్తీ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రతి ఏడాది బోనాల వేడుకలను ఐకమత్యంతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని బస్తీ వాసులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం తమకు ఎంతో విశ్వాసం, భక్తితో కూడిన సంప్రదాయమని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ బోనాల వేడుకలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి గీతాలు, డప్పు వాయిద్యాలు, మహిళల బోనాల ఊరేగింపులు, చిన్నారుల ఆటపాటలతో వినోబాభావే కాలనీలో పండుగ శోభ సంతరించుకుంది. బోనాల వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, కుల కమిటీ పెద్దలు ఆలేటి కిరణ్ కుమార్, నాయిని కృష్ణ, మాజీ కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్, ఆలేటి చిన్ని, కడారి నటరాజ్, ఎల్లయ్య, లక్ష్మయ్య, శీను, రమేష్, బసిక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు





# ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 23.**

రిటైర్డ్ టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా, జోనల్ గౌరవాధ్యక్షులు, ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమణారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు తోగోటి గంగాధర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కస్తూరి సుధాకర్, జగిత్యాల డిపో అధ్యక్షులు రాజేశం, కోశాధికారి ఎం.ఎల్. రెడ్డి, జిల్లా నాయకులు ముదిగంటి సంతోష్ రెడ్డి, పల్లెర్ల ప్రభాకర్, మారిశెట్టి బాలరాజు, దేవయ్య, వి.కె. రావు, దేవేందర్, ఎన్.ఆర్. చందర్, బి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




# ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## ఆగస్టు 24న నిరవధిక బంద్‌ను జయప్రదం చేయాలి: జేఏసీ

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 23**

ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆటో, రవాణా రంగ కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 24న ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు చేపట్టనున్న నిరవధిక బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది. తాండూర్ మండల కేంద్రంలోని హైవే రోడ్డు బ్రిడ్జి కింద సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో బంద్‌కు సంబంధించిన పాంప్లెట్లు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, ఆటో యూనియన్ తాండూర్ మండల ఉపాధ్యక్షుడు శ్యామ్ ఖాన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ తర్వాత తెలంగాణలో లక్షలాది మంది ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తున్న ప్రధాన రంగాల్లో ఆటో రంగం ఒకటని అన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు రవాణా సౌకర్యం అందిస్తూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడాన్ని రవాణా రంగ కార్మికులు స్వాగతిస్తున్నప్పటికీ, దాని ప్రభావంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి పలుమార్లు హామీ ఇచ్చినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

### ప్రధాన డిమాండ్లు

1. ఆర్టీసీ యాజమాన్యానికి ఈ-ఆటోలు ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలి. 2. ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. 3. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలి. 4. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.24 వేల ఆర్థిక సహాయం అందించాలి. 5. వాహన సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్‌ను కొనసాగించాలి. 6. ప్రమాద బీమా పథకాన్ని కొనసాగించడంతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలి. ఆగస్టు 24న నిర్వహించే నిరవధిక బంద్‌లో ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు, రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేల్పుల శంకర్, రత్నం శ్రీనివాస్, విడిగినాల ప్రభాకర్, కంది గురుమూర్తి, ఓరుగంటి సుధాకర్, బట్టి తిరుపతి, చదువుల వెంకటేశం, రత్నం విజయకుమార్, సుంకరి సతీష్, పూదరి సత్యన్నా, జూపాక మొండి, అంబిరాం, రంగు అభిలాష్, ఆత్మారావుతో పాటు ఆటో సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




# జమ్మికుంట వారసంత మార్పిడికి ఏర్పాట్లు

- సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట, ఆగస్టు 23 ప్రజాతీర్పు**

పట్టణ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంతను (అంగడి) ప్రజల సౌకర్యార్థం కొండూరి కాంప్లెక్స్ ప్రాంతం నుండి పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డుకు మారుస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. సంత మార్పిడికి సంబంధించి జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను ఆదివారం ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. కొండూరి కాంప్లెక్స్, బొమ్మల గుడి ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు ఉండటంతో పాటు వర్షాకాలంలో తీవ్ర బురదమయంగా మారి ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికై ఇటీవల జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో చర్చించి, సంత స్థలాన్ని మార్చాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డు నుండి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వరకు విద్యుత్ లైటింగ్, నిరంతర పరిశుభ్రత, అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ మార్పును జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు గమనించి పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, నాయకులు బోళ్ళ సదానందం, కొలుగురి కిరణ్, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో కల్తీ మద్యం 13 మంది మృతి

మద్యపాన నిషేధం అమల్లో ఉన్న గుజరాత్‌లో కల్తీ మద్యం సేవించి మరణించిన వారి సంఖ్య ఆదివారం 13కు చేరుకుంది. భావ్‌నగర్ పరిసరాల్లో కొద్ది రోజుల క్రితం ఇండియన్ మేడ్-ఫారిన్ లిక్కర్ బ్రాండ్ పేరుతో ఉన్న కల్తీ మద్యాన్ని 67 మంది సేవించగా, పలువురు తీవ్ర అస్వస్థతకు గురై దవాఖానల్లో చేరారు. గత రెండు రోజుల్లో ఐదుగురు బాధితులు ప్రాణాలు కోల్పోగా, ఆదివారం మరో ఇద్దరు చనిపోయారు. బాధితులు సేవించిన కల్తీ మద్యంలో విషపూరిత ద్రావణం మెథనాల్ ఉన్నట్టు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ విషాద ఘటనపై వార్తేజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. 21 మందిని నిందితులుగా పేర్కొన్నారు. దీంట్లో 13 మందిని అరెస్టు చేశారు. ఆగస్టు 16న ముగ్గురు స్నేహితులు మద్యం సేవించిన తర్వాత తీవ్ర అనారోగ్యంతో దవాఖానలో ఒకరి తర్వాత ఒకరు మరణించారు. దీంతో కల్తీ మద్యం ఘటన వెలుగు చూసింది.




# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న వీడియో జర్నలిస్ట్ ముంజ గిరి

**సిద్దిపేట ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియోగ్రఫి-2026 పోటీల్లో సిద్దిపేట జిల్లాకు చెందిన ఎబీఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్ట్ ముంజ గిరి బాబు రాష్ట్ర ఉత్తమ వీడియో జర్నలిస్ట్ (కన్సోలేషన్) అవార్డు సాధించారు. ఆదివారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ది హిందూ మాజీ ఎడిటర్ ఎన్ రామ్ చేతుల మీదగా గిరి గౌడ్ కి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు విజయకుమార్, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, అరుణ, రమేశ్, వనం నాగరాజు, తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హరీష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న గిరి ని పలువురు సహచర వీడియో జర్నలిస్టులు, జర్నలిస్టులు అభినందించారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనానికి షెడ్లు నిర్మించాలి

- బోడుప్పల్లో 392వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల.
- విద్యార్థులకు ప్రతిరోజు అల్పారము, మధ్యాహ్న భోజనం పెట్టడం అభినందనీయం.
- రాష్ట్ర ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి.

**మేడిపల్లి, ఆగష్టు 23. ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 392వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ విద్య, వైద్యం, కార్పొరేట్ సంస్థల గుప్పెట్లో బందీ అయినంత కాలం పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా విధానాన్ని మెరుగుపరుస్తూ, మెరుగైన మౌలిక వసతులు కనిపించాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు విద్య అందుతుందని నత్తి మైసయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూరదృష్టతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు డ్రెస్సులు పుస్తకాలు బూట్లు ఉచితంగాఅందిస్తూ,ఉత్తమ పోషక విలువలు ఉన్న అల్పాహారము, మధ్యాహ్న భోజన పథకాలను ప్రవేశ పెట్టడం అభినందనీయమని కొనియాడుతూ, కొన్ని పాఠశాలలో సరిపడ మౌలిక వసతులు లేవని, ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు పాఠశాల ఆవరణంలోని చెట్లకు కింద, మట్టిలో కూర్చుంటున్నారని దీనికోసం ప్రభుత్వం చొరవ తీసుకొని మధ్యాహ్న భోజనానికి పాఠశాల ఆవరణంలో నిర్మించాలని ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ బి శ్రీనివాస్ ,భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య , గరుగుల యాకయ్య, మైసగళ్ల బాలయ్య, వి రామకృష్ణ, చిల్ల అంజయ్య, రిపోర్టర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నుండి జరిగే ఆటో డ్రైవర్ల బందుకు ఎం సి పి ఐ యు పార్టీ సంపూర్ణ మద్దతు

- ఆటో డ్రైవర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చాలి
- ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 రూపాయల జీవన భృతి అందించాలి
- ఎంసిపిఐయు పార్టీ (ఏఐసిటీయు) అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 23**




ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ని ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐసిటియు జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ఈరోజు అర్ధరాత్రి నుండి ఆటో డ్రైవర్ల బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆటో డ్రైవర్లకు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిది లక్షల మంది ఆటో డ్రైవర్లు ఆటో వృత్తినే ప్రధాన జీవనాధారంగా చేసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టిందని మహాలక్ష్మి పేరిట బస్సులలో మహిళల కు ఉచితం అని పెట్టి ఆటో డ్రైవర్ల నడ్డి విరిచారని ఎలక్షన్ ముందు సందు గోందు తిరుగుతూ ఆటో డ్రైవర్లకు అది చేస్తాామ్ ఇది చేస్తామని గాలి మాటలు చెప్పి గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరికీ అన్యాయం చేశారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు చేస్తున్న సమ్మె న్యాయమైన సమ్మె అని తెలియజేస్తూ ఆటో డ్రైవర్లు చేస్తున్న సమ్మెకు ఎం సిపిఐ యు పార్టీ, ఏ ఐ సి టి యు తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తు న్నామని వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 1,ఆర్టీసీ యాజమాన్యానికి ఈ వి ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వం, విరమించుకోవాలని 2, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలను ప్రభుత్వ ప్రకటించిన విధంగా అందజేయాలని 3, ఫ్రీ బస్సు వలన ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని 4, ఆటో కార్మికులకు వారి కుటుంబాలకు 1000 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 5, ఓలా ఉబర్ రాపిడో వంటి యాపులు వచ్చి ఆటో కార్మికుల పొట్ట కొడుతున్నందున వాటిని వెంటనే నిషేధించాలని 6, ఆటో డ్రైవర్లకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని 7, ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్లు ఆటో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి ఇంకా ఎన్నో ఎన్నెన్నో ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆటో డ్రైవర్లు చేస్తున్న బంధు పిలుపుకు మా ఎం సి పి ఐ యు పార్టీ కార్మిక సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, తొగరి రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- గీత కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం
- 'మా జనాభా – మా వాటా" కోసం మోకుదెబ్బ పోరాటం
- మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 23 ప్రజా తీర్పు ప్రతినిధి**

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టక తప్పదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ అన్నారు.వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్ లోని వరంగల్ ఫంక్షన్ హాల్ లో మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన నర్సాగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గౌడ జన హక్కుల పోరాట సమితి--మోకుదెబ్బ దేశవ్యాప్తంగా గౌడ సమాజ హక్కులు, గీత కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన మరియు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటిత ఉద్యమాన్ని నిర్మిస్తుందని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ తెలిపారు.మోకుదెబ్బ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన చూపిన స్వాభిమానం, సమానత్వం, అణగారిన వర్గాల ఐక్యత, ప్రజల సాధికారత అనే విలువలను నేటి ఉద్యమానికి ప్రాతిపదికగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలకు తక్షణ పరిష్కారం

ఏజెన్సీ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న టిసిఎస్, టిఎఫ్టి లైసెన్సులను తక్షణమే మంజూరు చేయాలని అమరవేణి నర్సా గౌడ్ డిమాండ్ చేశారు.అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు లైసెన్సులు మంజూరు చేసే విధానం అమలు చేయాలని,సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన అర్హులైన గీత కార్మికులకు పెన్షన్, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, బీమా, కుటుంబ పెన్షన్, గాయపడిన వారికి ఉచిత వైద్యం మరియు వికలాంగ పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.

### కల్లుగీత వృత్తికి ప్రభుత్వ రక్షణ కావాలి

కల్లుగీత వృత్తి వేలాది కుటుంబాలకు జీవనాధారమని, ఈ వృత్తిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. గీత కార్మికులకు ఆధునిక భద్రతా పరికరాలు, క్లైంబింగ్ కిట్లు, ఆరోగ్య బీమా అందించాలని, నీరా పరిశ్రమను అభివృద్ధి చేసి గౌడ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.తాటి, ఈత తదితర వనరులను అభివృద్ధి చేసి, గీత కార్మికుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే విధానాలను ప్రభుత్వం తీసుకురావాలని అన్నారు.

### "మా గౌడ జనాభా -- మా వాటా"



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో "మా జనాభా -- మా వాటా" అనే నినాదాన్ని బహుజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అమరవేణి నర్సా గౌడ్ పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక వనరులు మరియు నిర్ణయాధికారంలో గౌడలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు తదితర అణగారిన వర్గాలకు న్యాయమైన భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

### 33 జిల్లాల్లో మోకుదెబ్బను బలోపేతం చేయాలి

తెలంగాణలోని 33 జిల్లాల్లో మోకుదెబ్బ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు, మండల--జిల్లా కమిటీల క్రియాశీలత, జిల్లా ఇన్‌చార్జిల ద్వారా నిరంతర పర్యవేక్షణ, నెలవారీ సమీక్షలు, జిల్లా సమస్యలపై రాష్ట్ర కమిటీకి నివేదికలు అందించే విధానాన్ని బలోపేతం చేయాలని సూచించారు.

### ప్రతి సమస్యపై ఉద్యమ కార్యాచరణ..

ప్రతి సమస్యకు డిమాండ్ -- బాధ్యత -- గడువు -- కార్యాచరణ అనే విధానంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ముందుగా అధికారులకు వినతిపత్రాలు, ప్రజా ప్రతినిధులతో చర్చలు, జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రస్థాయిలో శాంతియుత, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ ఉద్యమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

### పాపన్న ఆశయమే మోకుదెబ్బ లక్ష్యం.

"పాపన్న మహారాజ్‌కు జై కొట్టడం మాత్రమే కాదు --- ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి."“స్వాభిమానం కోసం పాపన్న పోరాడాడు --- హక్కుల కోసం మోకుదెబ్బ పోరాడుతుంది అని నర్సాగౌడ్ తెలిపారు.గౌడ సమాజం మరియు బహుజన వర్గాలు ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని, యువత ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని అమరవేణి నర్సా గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, జాతీయ నాయకులు దోమ్మటి రమేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి, హైకోర్టు అడ్వకేట్ బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సన్న గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జువ్వాజీ అనిల్ గౌడ్, జాతీయ ప్రచార కార్యదర్శి గుల్లపల్లి ఉమేందర్ గౌడ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శులు గొడిశాల సదానందం గౌడ్, మార్క శంకర్ గౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిధి బుచ్చంగారి కిషన్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోశాల వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు వెన్నెల రవి గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోటకూరి రాందాస్ గౌడ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పచమల్ల స్వామి గౌడ్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కోటగిరి అరుణ్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నాగభూషణ్ గౌడ్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు చీరమల్ల పరుశురామ్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ బూర హేమచంద్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్ వివిధ జిల్లాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రన్విత్-రియాన్ష్ పుట్టినరోజు వేడుకలు

### చిన్నారులను ఆశీర్వదించిన 108 సిబ్బంది

**నర్సంపేట టౌన్ ఆగస్టు 23 ప్రజా తీర్పు**

నర్సంపేట పట్టణంలో యెలగొండ లహరి (మౌనిక )--శివ ప్రసాద్ దంపతుల కుమారులు రన్విత్--రియాన్ష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని ద్వారకా కన్వెన్షన్ (ఏసీ)లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, 108 సిబ్బంది సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై చిన్నారుల సందడి అందరినీ ఆకట్టుకుంది. 108 సిబ్బంది చిన్నారులను ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు చిన్నారులకు ప్రేమపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ తల్లిదండ్రులు యెలగొండ లహరి (మౌనిక ), శివ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



## 20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఆయమ్మ మంగమ్మకు ఘన సన్మానం

**కోరుట్ల ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గత 20 ఏళ్లుగా ఆయమ్మగా సేవలందిస్తున్న మంగమ్మను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆమె అందించిన సేవలను కొనియాడారు.పాఠశాలలో గతంలో ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ అయిన సదుల సత్యమూర్తి, రిటైర్డ్ ఆఫీస్ సబార్డినేట్ లింగం, ప్రస్తుత పాఠశాల హెచ్‌ఎం కృష్ణ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల సంరక్షణ, వారి అభివృద్ధికి మంగమ్మ అందించిన సేవలను పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గాయకుడు లింగంపల్లి నరేష్, అంగన్వాడీ టీచర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రియా మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 23**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యుల గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ థియేటర్ ఎదురుగా, నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియ మిల్క్ పార్లర్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి. దావ స్వాతి రమేష్ బాబు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ప్రియ మిల్క్ పార్లర్ యజమాని కోట కృష్ణ,కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంగం కల్పన గౌస్, పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దుమ్మురేపుతున్న కాసాని పద్మ

- అశ్వారావుపేటలో మారుమోగుతున్న పద్మ పేరు
- బీఆర్ఎస్ కు బలమైన నమ్మకం.. కాసాని పద్మ

**అశ్వారావుపేట, ఆగస్టు 23, (ప్రజా తీర్పు)**




సోషల్ మీడియాలో ప్రస్తుతం అశ్వారావుపేట మండలంలో దుమ్ము లేపుతున్న పేరు కాసాని పద్మ, కేవలం మండలంలోనే కాదు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆమె పేరు జోరుగా వినిపిస్తోంది, బీఆర్ఎస్ పార్టీకి ఒక బలమైన నాయకురాలిగా, కేసీఆర్ నమ్మిన సైనికురాలిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించింది, పార్టీ కార్యక్రమం అయినా, ప్రజా సమస్య అయినా ముందుండి నడిపిస్తూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా కాసాని పద్మ అంటే ప్రజల్లో విపరీతమైన ప్రేమాభిమానాలు ఉన్నాయి, మండలంలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఆమె పేరే రాజకీయంగా చర్చగా మారింది, మహిళా నాయకురాలిగా ఉంటూనే నాయకులకు సైతం సవాల్ విసిరేలా ఆమె దూసుకుపోతున్న తీరు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది, సోషల్ మీడియాలో ఆమె చేస్తున్న పోస్టులు, ప్రజల్లో ఉంటున్న తీరు యువతను సైతం ఆకట్టుకుంటున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ పార్టీకి వీర విధేయురాలిగా నిలుస్తున్నారు కాసాని పద్మ, అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషిని పార్టీ అధిష్ఠానం సైతం గమనిస్తోందని, రాబోయే రోజుల్లో అశ్వారావుపేట రాజకీయాల్లో కాసాని పద్మ కీలక పాత్ర పోషించబోతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రంగా విగ్రహావిష్కరణలో మాజీ ఎమ్మెల్యే తాటి

- రంగా ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి – తాటి వెంకటేశ్వర్లు

**అశ్వారావుపేట, ఆగస్టు 23, (ప్రజా తీర్పు):**



అశ్వారావుపేట పట్టణంలో కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు హాజరయ్యారు, విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ప్రజల కోసమే బ్రతికిన నాయకుడని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిత్యం పోరాడిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ఆయన చూపిన మార్గం, ఆయన ఆశయాలు నేటి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వంగవీటి రాధాను తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామివారి జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు కరాటం రాంబాబు, మంగపతి, తాండ్ర యుగేందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ మండల అధ్యక్షునిగా మల్లేష్ గౌడ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి ) ఆగస్టు 23:**

జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల ఆర్ఎంపి, పీఎంపి అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా గుల్లకోట గ్రామానికి చెందిన డా. గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ భారీ మెజారిటీ తో గెలిపోందారు. ఆదివారం కిషన్ రావుపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, మొత్తం 50 ఓట్లు పోలయ్యాయి. అనంతరం ఎన్నికల నిర్వహకులు కౌంటింగ్ చేయగా డా,మల్లేష్ గౌడ్ 37 ఓట్లు, నస్పూరి మల్లేష్ కి 13 ఓట్లు రాగా మల్లేష్ గౌడ్ ను అధ్యక్షునిగా ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి గా గాజుల విజయ్, కోశాధికారిగా దాసరి భీమయ్య లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు డా,మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నూతన మండలంలో ఆర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్ సంఘ భవన నిర్మాణం తో పాటు, ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గత పదేళ్లుగా ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షునిగా సేవలందించిన తనను ఆదరించి నూతనంగా ఎండపల్లి మండల అధ్యక్షునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీరాంపూర్ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం జయప్రదం:

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) ఆగస్టు 23**



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియాలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం (23-08-2026) రోజున అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడినది. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ముఖ్య అతిథులకు, ఆత్మీయులకు మరియు భక్తజనులకు పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన కార్పొరేటర్ బండారి సుధాకర్ ?అలాగే, ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో, బాధ్యతగా నిర్వహించి దిగ్విజయం చేసిన ఆలయ కమిటీ సభ్యులందరికీ, సహకరించిన ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ మన ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంట ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని మనస్ఫూర్తిగా కోరిన 29వ, డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్, గుడి కమిటీ అధ్యక్షులు అరుకాల శ్రీనివాస్.

# నా భూమిని కాపాడండి.. అధికారులు చర్యలు తీసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 23 (ప్రజా తీర్పు)**

కొత్తగూడెం: తన పట్టా భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, పొలంలో నాటిన పామాయిల్ మొక్కలను ధ్వంసం చేసి డీజిల్ పోసి తగలబెట్టారని లక్ష్మీదేవిపల్లి మండలం గుట్టుమల్ల గ్రామానికి చెందిన చెరుకుమల్లి కృష్ణ అధికారులకు ఫిర్యాదు చేశారు. తన భూమిని కాపాడాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గుట్టుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 107, 108, 127లోని భూమి తన తండ్రి చెరుకుమల్లి అప్పయ్య పేరుపై పట్టా భూమిగా ఉందన్నారు. సుమారు 50 సంవత్సరాలుగా తమ కుటుంబం భూమిని అనుభవిస్తూ వస్తోందని తెలిపారు. అయితే భట్టు హరి, మరికొందరు వ్యక్తులు తమకు సంబంధం లేని భూమిని తమదేనంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో తమ భూమికి సంబంధించి రెవెన్యూ, పోలీసుల సమక్షంలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించడంతో పాటు భూమి చెరుకుమల్లి అప్పయ్యకు సంబంధించినదిగా సర్వే నివేదిక ఇచ్చినట్లు కృష్ణ తెలిపారు.



అయినప్పటికీ కొందరు వ్యక్తులు తరచూ తమ పొలంలోకి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రెండుసార్లు నాటిన పామాయిల్ మొక్కలను పీకివేయడంతో పాటు, ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని తెలిపారు. తాజాగా తాను నాటిన పామాయిల్ మొక్కలను కూడా పీకివేసి ఒకచోట కుప్పగా వేసి డీజిల్ పోసి తగలబెట్టారని కృష్ణ ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నించినప్పుడు తనను కొందరు వ్యక్తులు గాయపరిచేలా దాడికి ప్రయత్నిస్తున్నారని, మానసికంగా కూడా వేధింపులకు గురిచేస్తున్నారని కృష్ణ పేర్కొన్నారు. భూమిపై హక్కు ఉందని చెబుతున్న వ్యక్తులు చట్టబద్ధంగా సర్వే చేయించుకోవాలని తాను పలుమార్లు కోరినా ఇప్పటివరకు సర్వేకు ముందుకు రాలేదన్నారు. తన వద్ద పట్టా పత్రాలతో పాటు ఎంఆర్ఓ నిర్వహించిన సర్వేకు సంబంధించిన నివేదిక, ఇతర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తనకు భట్టు హరి నుంచి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేసిన కృష్ణ, ఆదివారం లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన భూమిని కాపాడడంతో పాటు, పామాయిల్ మొక్కలను ధ్వంసం చేసిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# లక్ష గొంతులతో ఢిల్లీకి పోలికేక చేరాలి

- బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్షశీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేసిన ప్రొఫెసర్ జానకి రెడ్డి.




**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 23**

బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు సాధించుకోవాలంటూ ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన లక్ష గొంతుకల పొలి కేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానికిరెడ్డి కోరారు. ఆదివారం బుల్లెట్ ట్రైన్ దీక్షా శిబిరం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలోపోలికేక కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ఇచ్చిన బుల్లెట్ ట్రైన్ అలెన్మెంటను అవసరం లేని చోటకు మార్చి సూర్యాపేట జాతీయ రహదారి 65 వెంట ఉన్న పట్టణాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పాలకులను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. గత నెల రోజులుగా కొనసాగుతున్న ఈ ఉద్యమాలలో ప్రజలు ఉద్యమ సంఘాలు నిర్విరామంగా ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా ఉద్యమం కొనసాగుతుంది. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 27న జిల్లాలో లక్ష గొంతుకలతో పొలికేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు షాపుల ముందు సంస్థల ముందు ప్రధాన కూడళ్ల వద్ద సాధిస్తాం బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు అంటూ పెద్ద ఎత్తున మూడుసార్లు నినాదాలు చేస్తూ ఢిల్లీకి వినపడలే నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. అఖిలపక్షాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పార్టీలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రత్యేకంగా జర్నలిస్టులు పోలికలు ముఖ్య భూమిక పోషించాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ద్వారా పొలికేక కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అఖిలపక్షాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు పెద్దిరెడ్డి రాజా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ చల్లమల్ల నరసింహ, మట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, జర్నలిస్టు వజ్జే వీరయ్య, హెడ్వర్డ్,ముప్పాని కృష్ణారెడ్డి, వనిత, నేరెళ్ల మధు, చెరుకు లక్ష్మి, భాస్కరమ్మ, రేపాక లింగయ్య, కిరణ్, తన్నీరు వాసు తదితరులు పాల్గొన్నారు.

**10వ రోజు దీక్షలో అడితీ కమీషన్ వ్యాపారులు.**

బుల్లి ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పదవరోజు ఆడితి కమిషన్ వ్యాపారులు ఆదివారం పాల్గొన్నారు. బుల్లి ట్రైన్స్ సాధించేవరకు దీక్షలే కాకుండా సమర పోరాటం సాగిస్తామని వ్యాపార సంఘాలు ఈ సందర్భంగా తెలిపారు. తుడి విద్యాసాగర్, కొట్టముక్కల రవి నరసింహ స్వామి సోమేశ్వరరావు, ఇమ్మడి శ్రీనివాస్ బోనగిరి వెంకన్న చల్ల సత్యనారాయణ కందికొండ సత్యనారాయణ గంగినేని వెంకటేశ్వరరావు తోట బిక్షం ఈ వెంకటేశం శ్రీరంగం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**దీక్షకు పలువురు సంఘీభావం**

పదో రోజు అర్థి కమిషన్ వ్యాపారుల వారి దీక్షలో కూర్చొ గా వారికి అఖిలపక్షాల నాయకులు ప్రొఫెసర్ జానకి రెడ్డి, రమణాచారి, కర్ణాటి కిషన్, చల్లమల్ల నరసింహ, న్యాయవాదిబొల్లెద్దు వెంకటరత్నం జీడి బిక్షం, డేవిడ్ కుమార్, నవీలే ఉపేందర్ గుండా రమేష్, కిరణ్ తదితరులు సంఘీభావం తెలిపారు



## నాంచారమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 23**



సూర్యాపేట పట్టణంలో శ్రీ నాంచారమ్మ తల్లి బోనాల పండుగకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది గారు ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహిస్తున్న భక్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, దేవస్థానం కమిటీ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ కుంభం రాజేందర్, స్థానిక కౌన్సిలర్లు మన్నెం అరుణ మల్లేష్, ఈద ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, బండారు మంగమ్మ, మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, పడిదల రవి, చెంచల నిఖిల్, బొప్పాని లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్యూద్వారా సేకరించిన నిధులపై సెబీ నజర్



స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఇష్యూ ద్వారా సమకూరిన నిధులు వినియోగం వెల్లడికి సంబంధించిన విధివిధాలను త్వరలో వెల్లడించనున్నట్టు సెబీ చైర్మన్ తుహిన్ కాంత్ పాండే తెలిపారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ వార్షిక డైరెక్టర్ల కన్క్లేవ్ 2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారదర్శకత అనేది కేవలం ఒక సంస్థ వెల్లడించే సమాచార పరిమాణానికి సంబంధించినది మాత్రమే కాదని, ఆ సమాచారం పెట్టుబడిదారులకు ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడంలో ఎంతవరకు సహాయపడుతుందనే దానికి సంబంధించిందని పేర్కొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించడానికి కల్వకుంట్ల కుటుంబ అవినీతే కారణం: జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల ఆగస్టు 23 (ప్రజాతీర్పు)**

కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించడానికి కల్వకుంట్ల కుటుంబ అవినీతే ప్రధాన కారణమని కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. ఆదివారం కోరుట్లలోని జువ్వాడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో నీటిని నిల్వ చేయడం ప్రమాదకరమని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక పేర్కొందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నాసిరకం నిర్మాణ పనులు జరిగాయని, ప్రజాధనం భారీగా దుర్వినియోగమైందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడటం ఆయన కుటుంబ అవినీతి అంశాలను ప్రజల ముందుకు తెస్తోందన్నారు. తన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, ఈ అంశంపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని కృష్ణారావు సవాల్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ ప్రాజెక్టు నేటికీ తెలంగాణకు ఉపయోగపడుతోందన్నరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం అంశంపై ముఖ్యమంత్రిని విమర్శించడం మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కు సూచించారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొంతం రాజం, ఎం.ఏ. నయీమ్, బెజ్జారపు శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం మంత్రి పొన్నంతోనే సాధ్యం :

### గీకురు రవీందర్, మాజీ జెడ్పిటిసి

**చిగురుమామిడి ఆగస్టు 23, రవీందర్ ప్రజా తీర్పు**



హుస్నాబాద్ ప్రాంత ప్రజల చిర కాల కోరిక, ఆశా, శ్వాస అయిన గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ హాయంలోనే పూర్తవుతాయని మాజీ జెడ్పిటిసి సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షులు ధీమా వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ 2007 మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయములో శిలాఫలకం వేసిన ప్రాజెక్టు 2027 పూర్తయి హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరుతాయన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల హుస్నాబాద్ పరిసర 7 మండలాలలో సుమారు 1.06 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని, ఈ ప్రాంత ప్రజలకు సాగు నీటి, త్రాగు నీటి శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్ జి టి క్లియరెన్స్ లభించిందని, ప్రాజెక్టుకు సంబంధించిన అడ్డంకులు తొలిగి పోయాయన్నారు. కాలువల నిర్మాణ భూసేకరణ కోసం నిర్వాసితుల పరిహారం అందించేందుకు ప్రభుత్వం సుమారు రూ. 259 కోట్లు విడుదల చేసిందన్నారు. అందులో కరీంనగర్ జిల్లాకు రూ. 70 కోట్లు కేటాయించగా ఇప్పటికే రైతుల ఖాతాల్లో పరిహార డబ్బులు జమవుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే 80 శాతం భూసేకరణ జరిగిందని, మిగిలిన భూసేకరణను వేగవంతం చేసి, త్వరలోనే పూర్తి స్థాయిలో కాలువల పనులకు టెండర్లు పిలవనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. అంతేగాక ఇటీవల ఒక సమావేశములో మంత్రివర్యులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయందే ఓట్లు అడగబోమని చెప్పడం ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆయనకున్న బాధ్యత, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# పబ్లిక్ ఇష్యూకి ఫ్రీడమ్ ఆయిల్

ఫ్రీడమ్ ఆయిల్ పేరుతో వంటనూనెలను విక్రయిస్తున్న జెమినీ ఎడబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా(జీఈఎఫ్) ఐపీవోకి రాబోతున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్లకు చెందిన 4.11 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించబోతున్నది. ఓఎఫ్ఎస్ రూట్‌లో ప్రమోటర్లు అల్కా చౌదరీ, గోల్డెన్ అగ్రీ ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజెస్‌తోపాటు బ్లాక్ రివర్ ఫుడ్ 2 ప్రైవేట్ లిమిటెడ్, ఇన్వెస్ట్‌మెంట్, కమర్షియల్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన షేర్లను విక్రయించనున్నారు.







## దోమలపై దండయాత్ర

- వర్షాకాలంలో స్ప్రేయింగ్‌తో డెంగ్యూ, మలేరియాకు చెక్ పెట్టాలి

**నర్సంపేట రూరల్, ఆగస్టు23 , ప్రజా తీర్పు ప్రతినిధి:**

వర్షాకాలం వచ్చిందంటే చాలు వర్షాలతో పాటు సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల భయం మొదలవుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక పురపాలక, ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలి. గ్రామాలు, పట్టణాల్లోని వీధులు, మురుగు నీటి కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో దోమల నివారణ మందు (ఫాగింగ్ మరియు ఆయిల్ బాల్స్/కెమికల్ స్ప్రేయింగ్) పిచికారీ చేయడం ప్రారంభించాలి. ఈ చర్యలతో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి ముప్పు తగ్గే అవకాశం ఉండటంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఈ స్ప్రేయింగ్ డ్రైవ్ వల్ల దోమల లార్వాలు (గుడ్లు) ప్రాథమిక దశలోనే నశించి, దోమల సంతతి పెరగకుండాఅరికట్టవచ్చు. ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైనజాగ్రత్తలు ఇంటి పరిసరాల పరిశుభ్రత పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్లు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండాచూసుకోవాలి. వారానికి ఒకసారి వాటిని శుభ్రం చేసి ఎండబెట్టాలి.

**నీటి నిల్వలపై మూతలు**

తాగునీరు లేదా వాడే నీటి డ్రమ్ములు, ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు ఉంచాలి. స్ప్రేయింగ్ సమయంలో సహకరించాలి అధికారులు స్ప్రేయింగ్ లేదా ఫాగింగ్ చేసేటప్పుడు గృహస్థులు పూర్తి సహకారం అందించాలి. ఫాగింగ్ సమయంలో పిల్లలు, వృద్ధులు పొగకు దూరంగా ఉండటం మంచిది. దోమతెరల వాడకం: రాత్రివేళల్లో దోమతెరలు వాడటం, ఒంటికి దోమలుకుట్టకుండా ఉండే ఆయింట్మెంట్లు రాసుకోవడంశ్రేయస్కరం. పరిశుభ్రత మన చేతుల్లోనే ఉంది! ప్రభుత్వ చర్యలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే దోమల రహిత సమాజంసాధ్యమవుతుంది. జ్వరం, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.



## విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర సందర్శన

### ప్రయోగాత్మక బోధనతోనే పరిపూర్ణ విజ్ఞానం

**నర్సంపేట రూరల్,ఆగస్టు 23, ప్రజా తీర్పు ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని 'విజ్ డమ్ హై స్కూల్' విద్యార్థులు ఆదివారం క్షేత్ర పర్యటనలో భాగంగాసమీపవ్యవసాయ పొలాలను సందర్శించారు. తరగతి గది బోధనకే పరిమితం కాకుండా, ప్రకృతి-సమాజం ద్వారా విద్యార్థులకుఆచరణాత్మక జ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగఉపాధ్యాయులు విద్యార్థులకు వరి సాగు విధానం, నారు పోయడం నుండి కోతల వరకు ఉండే వివిధ దశలను సవివరంగా వివరించారు. విద్యార్థులు స్వయంగా బురద పొలాల్లోకి దిగి వరి నాట్లు వేస్తూ, వ్యవసాయ పనుల్లో పాల్గొని ప్రత్యక్ష అనుభూతిని పొందారు. రైతు శ్రమను గుర్తించిన విద్యార్థులు:?దేశానికి వెన్నెముక అయిన రైతు ప్రాముఖ్యతను, ఆహారోత్పత్తి వెనుక ఉన్న కష్టనష్టాలనుఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం అహోరాత్రులు శ్రమించే తల్లిదండ్రుల త్యాగం, రైతుల పట్టుదల ఒకటేనని గుర్తుచేశారు. ఆహారాన్ని వృథా చేయకూడదనే అవగాహన ఈ పర్యటన ద్వారా విద్యార్థుల్లో కలిగింది.?ప్రత్యక్షంగా నాట్లు వేయడం తమకు మరువలేనిమధురానుభూతిని ఇచ్చిందని, రైతు కష్టం విలువఏమిటోఅర్థమైందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్షేత్ర పర్యటనలోవిషయోపాధ్యాయులు రవీందర్, సుకన్య, హారిక, మానస, రమేష్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్యంలో శ్రీ చెక్రీ పద్మ అవార్డును అందుకున్న బెల్లంపల్లికి చెందిన ధ్వని శ్రీ శ్రీక్షిత

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 23**



స్నేహ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన భరతనాట్యంలో శ్రీ చక్రి పద్మ అవార్డును అందుకున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన బింగి నరేష్ సుస్మిత కూతుర్లు అయినటువంటి బింగి ధన్వి శ్రీ బింగి శ్రీక్షిత లు వీరు ఇంతకు ముందు హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో కూడా విశేష ప్రతిభ కనబరచి ఎన్నో ప్రశంసలు అందుకోవడం జరిగింది ఇందుకుగాను వారి తల్లి తండ్రులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

## మీషోలో 10 లక్షల ఉద్యోగాలు




ఈ-కామర్స్ సేవల సంస్థ మీషో.. వచ్చే పండుగ సీజన్‌లో డిమాండ్ అధికంగా ఉంటుందన్న అంచనాతో విక్రయ, లాజిస్టిక్ విభాగాల్లో 10 లక్షల సీజనల్ ఉద్యోగ అవకాశాలు కల్పించ బోతున్నది. వీరిలో 6.5 లక్షల ఉద్యోగాలు సెల్లర్ నెట్‌వర్క్ విభాగాల్లో లభించనుండగా, మరో 3.75 లక్షల ఉద్యోగాలు లాజిస్టిక్ ఆపరేషన్స్‌లో లభించే అవకాశం ఉన్నదని పేర్కొంది. మన వ్యవస్థలోని వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, పెరిగిన డిమాండ్‌ను ఎదుర్కోవడానికి వచ్చే పండుగ సీజన్ ఒక కీలకమైన సమయమని పేర్కొంది.

# రోజు ఎవరైనా సరే ఆహారంలో ఎంత ఫైబర్ తీసుకోవాలి.. ఇది ఎక్కువైతే ఏం జరుగుతుంది..?



ఆరోగ్యకరమైన ఆహారంలో ఫైబర్‌ది కీలక పాత్ర. అయితే రోజువారీ ఆహారంలో చాలామంది శరీరానికి అవసరమైనంత ఫైబర్‌ను తీసుకోవడం లేదు. సాధారణంగా పెద్దలు రోజుకు సుమారు 25 నుంచి 38 గ్రాముల ఫైబర్ తీసుకోవాల్సి ఉండగా, చాలామంది సగటున 15 గ్రాముల వరకు మాత్రమే తీసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అయితే ఫైబర్‌ను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగిస్తుంది. ఫైబర్ తీసుకోవడం పెంచే సమయంలో ముందుగా గుర్తుంచుకోవాల్సిన విషయం.. జీర్ణవ్యవస్థలో అసౌకర్యం లేదా లక్షణాలు మరింత తీవ్రమవుతున్నా అదే విధంగా ఫైబర్ తీసుకోవడం కొనసాగించకూడదు. లక్షణాలు పెరుగుతున్నాయంటే శరీరానికి ఆ విధానం సరిపోవడం లేదని అర్థం. అలాంటి సమయంలో ఆహారంలో మార్పులు చేయడం అవసరం.

## ఎంత ఫైబర్ కావాలి..

అలాగే ఫైబర్‌లోని రకాలను కూడా తెలుసుకోవాలి. కరిగే ఫైబర్‌ను ఓట్స్, సెలియం వంటి ఆహారాల్లో పొందవచ్చు. ఇది నీటిలో కరిగి జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. విరేచనాలు, కొలెస్ట్రాల్ నియంత్రణకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మరోవైపు గోధుమ తవుడు, కూరగాయల తొక్కలు వంటి వాటిలో లభించే కరగని ఫైబర్ మలానికి పరిమాణాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకం ఉన్నవారికి ఉపయోగపడుతుంది. కాబట్టి తమ సమస్యకు సరిపోని ఫైబర్ రకాన్ని ఎక్కువగా తీసుకుంటే ప్రయోజనం కంటే అసౌకర్యమే కలుగుతుంది. రోజంతా తీసుకోవాల్సిన ఫైబర్ మొత్తాన్ని ఒకేసారి తినడం కూడా మంచిది కాదు. ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకుంటే జీర్ణవ్యవస్థపై భారం పడుతుంది. అందువల్ల రోజువారీ ఫైబర్‌ను చిన్న మొత్తాల్లో విభజించి, రోజంతా తీసుకోవడం మంచిది. తక్కువ ఫైబర్ తీసుకునే అలవాటు నుంచి ఒక్కసారిగా అధిక ఫైబర్ ఆహారానికి మారడం కూడా సమస్యలకు దారితీస్తుంది. పేగుల్లోని బ్యాక్టీరియా కొత్త ఆహారానికి అలవాటు పడేందుకు కొంత సమయం అవసరం. అందువల్ల ఫైబర్‌ను క్రమంగా పెంచాలి. కొన్ని రోజుల వ్యవధిలో సుమారు 5 గ్రాముల చొప్పున పెంచడం ద్వారా శరీరాన్ని నెమ్మదిగా అలవాటు చేయవచ్చు. ఉదాహరణకు రోజుకు 15 గ్రాముల నుంచి ఒక్కసారిగా 35 గ్రాములకు పెంచకుండా, దశలవారీగా పెంచడం మంచిది.

### నీళ్లను తాగడం ముఖ్యం..

ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకునేటప్పుడు తగినంత నీరు తాగడం కూడా చాలా ముఖ్యం. ఫైబర్ పేగుల్లో నీటిని గ్రహిస్తుంది. తగినంత ద్రవాలు తీసుకోకపోతే ఫైబర్ వల్ల ప్రయోజనం కలగకుండా ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఫైబర్‌ను పెంచుకోవడానికి పండ్ల రసాలకు బదులుగా యాపిల్, పియర్ వంటి పండ్లను నేరుగా తినవచ్చు. తెల్ల బియ్యం, వైట్ బ్రెడ్, సాధారణ పాస్తాకు బదులుగా సంపూర్ణ ధాన్యాలతో తయారైన ఆహారాన్ని ఎంచుకోవచ్చు. చిరుతిండిగా జంక్‌ఫుడ్‌కు బదులుగా కూరగాయలను తీసుకోవడం, భోజనంలో పప్పులు, బీన్స్ వంటి వాటిని చేర్చడం ద్వారా ఫైబర్‌ను పెంచుకోవచ్చు. తృణధాన్యాలు, స్మూతీలు లేదా సలాడ్లలో చియా గింజలను కూడా చేర్చవచ్చు. అయితే ఫైబర్ పెంచే సమయంలో తగినంత నీరు తీసుకోవడం కూడా తప్పనిసరి అని నిపుణులు తెలియజేస్తున్నారు.

# పొట్టుతోనా.. పొట్టు లేకుండానా పల్లీలు ఎలా తినడం ఎక్కువ ప్రయోజనకరం!





పల్లీలు మన ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి. ఇందులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే వీటిని ఒక్కొక్కరు ఒక్కోలా ఆహారంలో చేర్చుకుంటారు. కొందు పొట్టు తీసి తింటే.. మరికొందరు పొట్టుతో పాటు ఆహారంలోకి తీసుకుంటారు. మరి ఈ రెండి విధానాల్లో ఆరోగ్యానికి ఏది మంచిది పొట్టు తీసి తినడమా లేదా తీయకుండ తినడమా?.. ఈ ప్రశ్నకు సమాధానం ఇప్పుడు తెలుసుకుందాం. పల్లీలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి లేకుండా మన రోజువారి ఆహారం అసంపూర్తిగానే ఉంటుంది. అవును భారతీయ వంటకాల్లో పల్లీలకు ఎంతో ప్రాదాన్యత ఉంది. మనం చేసే చాలా వంటల్లో పల్లీలను వాడుతాం.ఇవి కూరలకు టేస్ట్‌తో పాటు మన ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే కొందరు పల్లీలను పొట్టు తీసి తింటారు. కానీ వాటి పూర్తి ప్రయోజనం పొందాలి అంటే మనం కచ్చితంగా పొట్టుతో పాటు తినాలి. ఎందుకంటే పొట్టులోనూ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దాన్ని తీసేసి తినడం వల్ల మనం వాటిని కోల్పోతాం.

### పల్లీలు ఎందుకు ఆరోగ్యకరమైనవి

పల్లీలను సాధారణంగా పేదవాడి బాదం అంటారు. ఇందుకో 25 శాతం ప్రొటీన్, 50 శాతం ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌తో పాటు విటమిన్ ఇ, ఫోలేట్, నియాసిన్, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి మన శరీరానికి కావాల్సిన ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన బాడీకి శక్తిని ఇవ్వడంతో పాటు కండరాలను రిపేర్ చేస్తాయి. ఆకలిని తగ్గించి బరువును నియంత్రించడంలోనూ సహాయపడుతాయి. పల్లీల పొట్టులో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్, రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తాయి. అంతేకాదు పొట్టులో ఉండే ఫైబర్ పేగుల్లోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. పొట్టుతో కూడిన పల్లీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేస్తాయి.

# అస్సలు నీరసం రాకుండా బలాన్నిచ్చే సూపర్‌ఫుడ్.. ఇలా చేస్తే నిమిషాల్లోనే టేస్టీ హెల్దీ బ్రేక్‌ఫాస్ట్..



ఉదయాన్నే లేచినప్పటి నుంచి ఉరుకులు పరుగుల జీవితం.. ఎన్నో సమస్యలు.. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది ఉదయాన్నే ఆరోగ్యకరమైన టిఫిన్ తినరు.. ఏవేవో తింటూ పనులు చేసుకుంటుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుంది.. శరీరంలో శక్తి తగ్గుతుంది.. అందుకే.. ఉదయాన్నే ఫస్ట్ ఫుడ్ (బ్రేక్ ఫాస్ట్) ఆరోగ్యవంతమైనది తీసుకోవాలని సూచిస్తున్నారు డైటీషియన్లు.. మీరు కూడా అస్సలు నీరసం రాకుండా శక్తిని అందించే, ఆరోగ్యకరమైన, రుచికరమైన అల్పాహారం కోసం చూస్తుంటే.. సగ్గుబియ్యంతో తయారుచేసే ఈ ప్రత్యేకమైన రెసిపీ మీకు సరైన ఎంపిక.. కార్బోహైడ్రేట్లు, కాల్షియం వంటి పోషకాలతో నిండిన సగ్గుబియ్యం మీ దినచర్యకు కావాల్సిన బలాన్ని అందిస్తుంది. ఈ వంటకాన్ని కేవలం తక్కువ సమయంలోనే సిద్ధం చేసుకోవచ్చు. ఇది ఉదయం టిఫిన్‌గా లేదా సాయంత్రం వేళ స్నాక్‌గా కుటుంబసభ్యులందరినీ ఆకట్టుకుంటుంది.. దీన్ని తింటే.. ఎన్నో పోషకాలు శరీరానికి చేకూరుతాయి..

**కావాల్సిన పదార్థాలు:**

**సగ్గుబియ్యం -- 1 కప్పు పల్లీలు -- 1-2 టేబుల్‌స్పూన్లు బంగాళదుంప -- 1 మీడియం సైజు (పచ్చిది) వెల్లుల్లి రెబ్బలు -- 5-6**

**అల్లం -- చిన్న ముక్క పచ్చిమిరపకాయలు -- 2-3 కొత్తిమీర -- 1 కప్పు జీలకర్ర -- అర టీస్పూన్ బియ్యప్పిండి -- 2-3 టీస్పూన్లు (లేదా బొంబాయి రవ్వ) ఉప్పు -- రుచికి సరిపడా నూనె -- వేయించడానికి సరిపడా ల**

**తయారీ విధానం:**

సగ్గుబియ్యం నానబెట్టడం: ముందుగా ఒక కప్పు సగ్గుబియ్యాన్ని తీసుకుని, ఒకటి రెండు సార్లు రబ్ చేస్తూ శుభ్రంగా కడగాలి. ఇలా చేయడం వల్ల వాటిపై ఉండే డస్ట్ లేదా పిండి తొలగిపోతుంది. ఆ తర్వాత, సగ్గుబియ్యం తీసుకున్న అదే కప్పుతో సమానంగా ఒక కప్పు నీటిని కలిపి గంట నుండి గంటన్నర సేపు నానబెట్టాలి. ఇలా సమానమైన నీటిని ఉపయోగించడం వల్ల నానిన తర్వాత నీళ్లు వంపే అవసరం ఉండదు. రాత్రి నానబెట్టి ఉదయం అల్పాహారానికి లేదా లంచ్ తర్వాత నానబెట్టి సాయంత్రం స్నాక్‌కు ఉపయోగించవచ్చు. నానిన సగ్గుబియ్యం నీటిని పూర్తిగా పీల్చుకుని మృదువుగా తయారవుతుంది.

### పల్లీల పొడి తయారీ:

ఒక పాన్‌లో ఒకటి రెండు టేబుల్‌స్పూన్ల పల్లీలను తీసుకుని, మీడియం మంటపై మూడు నాలుగు నిమిషాలు దోరగా వేయించాలి. వేగిన పల్లీలను ఒక ప్లేట్‌లోకి తీసుకుని చల్లారాక మిక్సీ గిన్నెలోకి మార్చాలి. పల్లీల పొట్టు తీసినా, తీయకపోయినా పర్వాలేదు. మరీ మెత్తగా కాకుండా, పల్లీ పలుకులు కనిపించేలా కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి. కావాలంటే రోట్లో దంచినా సరిపోతుంది.


గ్రీన్ పేస్ట్ తయారీ: అదే మిక్సీ గిన్నెలోకి పొట్టు తీసిన ఐదారు వెల్లుల్లి రెబ్బలు, చిన్న అల్లం ముక్క, రెండు మూడు పచ్చిమిరపకాయలు, ఒక కప్పు కొత్తిమీర ఆకు, అర టీస్పూన్ జీలకర్ర, రుచికి సరిపడా ఉప్పు వేసి నీళ్లు కలపకుండా మెత్తగా రుబ్బాలి. మధ్యమధ్యలో కలుపుతూ రుబ్బడం వల్ల పేస్ట్ బాగా తయారవుతుంది.

పిండి కలపడం: నానబెట్టిన సగ్గుబియ్యాన్ని ఒక పెద్ద మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకోవాలి. ఇందులోకి ఒక మీడియం సైజు పచ్చి బంగాళదుంపను పీల్ చేసి, సన్నగా గ్రేట్ చేసి కలపాలి. ఉడికించిన బంగాళదుంపనైనా వాడవచ్చు. ఇప్పుడు ముందుగా సిద్ధం చేసుకున్న పల్లీల పొడి, గ్రీన్ పేస్ట్, అలాగే టిఫిన్ క్రిస్పీగా రావడానికి రెండు మూడు టీస్పూన్ల బియ్యప్పిండి (లేదా బొంబాయి రవ్వ) వేసి బాగా కలపాలి. పిండి ముద్దలా రావడానికి అవసరమైతే మరికొంత బియ్యప్పిండి కలపవచ్చు.

గుంత పొంగనాల పాన్‌లో: కలిపిన పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. గుంత పొంగనాల పాన్‌లో కొద్దిగా నూనె వేసి, అన్ని గుంతల్లోనూ నూనె స్ప్రెడ్ అయ్యేలా చూడాలి. ఆ తర్వాత తయారుచేసిన ఉండలను గుంతల్లో పెట్టి, మీడియం మంటపై ఒకటి రెండు నిమిషాలు మూతపెట్టి ఉడికించాలి. ఆపై మూత తీసి, మధ్యమధ్యలో తిప్పుతూ అన్ని వైపులా సమానంగా వేయించాలి. సగ్గుబియ్యంతో చేస్తున్నాం కాబట్టి ఎక్కువగా వేయించనవసరం లేదు.. పైన రంగు మారి క్రిస్పీగా మారితే సరిపోతుంది.

# శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి అరుదైన తీపి వంటకం సుఖీయం.. రుచి చూస్తే పరవశించిపోతారు!

మన తెలుగు సంస్కృతిలో పాతకాలపు వంటకాలకు ఎంతో విశిష్టత ఉంది. అయితే కాలక్రమేణా ఎన్నో అద్భుతమైన సాంప్రదాయ వంటకాలు కనుమరుగైపోతున్నాయి. అలాంటి వాటిలో సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి ప్రాచీన తీపి వంటకం 'సుఖీయం' ఒకటి. విజయనగర సామ్రాజ్య కాలంలో ఆలయాల్లో దివ్య నైవేద్యంగా, వివాహాది శుభకార్యాల్లో రాచరికపు తీపిగా దీనిని సమర్పించేవారట. చూడటానికి బూరెల మాదిరిగా అనిపించినా, దీని లోపల ఉండే పెసలు, బెల్లం, పచ్చి కొబ్బరి పూర్ణం అమృతతుల్యమైన రుచినిస్తుంది. ఈ విశిష్టమైన వంటకం తయారీ విధానాన్ని ఇప్పుడు చూద్దాం. దీనికి కావలసిన పదార్థాలు: ఒక కప్పు ఆకుపచ్చని ముడి పెసలు, ఒకటిన్నర కప్పు తురిమిన బెల్లం, అర కప్పు తాజా పచ్చి కొబ్బరి తురుము, పావు టీస్పూన్ యాలకుల పొడి, ఒక కప్పు గోధుమపిండి, పావు టీస్పూన్ పసుపు, చిటికెడు ఉప్పు, రెండు టేబుల్ స్పూన్లు నెయ్యి మరియు వేయించడానికి సరిపడా నూనె. పూర్ణం తయారీ విధానం: ముందుగా ఒక కప్పు పెసలను శుభ్రంగా కడిగి 7 నుండి 8 గంటల పాటు నానబెట్టుకోవాలి. నానిన పెసలను కుక్కర్‌లో వేసి రెండు కప్పుల నీళ్లు పోసి మీడియం మంటపై మూడు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. పెసలు మరీ పేస్ట్‌లా కాకుండా మృదువుగా ఉడికిన తర్వాత నీటిని వడకట్టి చల్లారనివ్వాలి.



# రొటీన్‌గా కాకుండా ఇలా దోసె చేసి తింటే.. ఉక్కులాంటి శరీరం మీ సొంతం



ప్రతి రోజూ ఉదయం లేవగానే ఏదో ఒక టిఫిన్ చేయడానికి ఆరాట పడిపోతుంటారు . కొన్ని సార్లు ప్రతి రోజూ దోసె తినడం అంతగా ఇష్టం ఉండదు. అయితే మనం ఎప్పుడూ తినే దోసె కాకుండా, ప్రోటీన్ పుష్కలంగా ఉండే శనగపప్పు పాలకూర దోసె టేస్టీగా ఎలా చేయాలో చూసేద్దాం.

కావాల్సిన పదార్థాలు : శనగ పప్పు, పాలకూర రెండు కట్టలు తాజాగా ఉండేది, పచ్చి మిర్చి, అల్లం, జీలకర్ర , ఇంగువ, పసుపు, ఉప్పు, నూనె, వెల్లుల్లి రెబ్బలు.

కావాల్సిన పదార్థాలు : శనగ పప్పు, పాలకూర రెండు కట్టలు తాజాగా ఉండేది, పచ్చి మిర్చి, అల్లం, జీలకర్ర , ఇంగువ, పసుపు, ఉప్పు, నూనె, వెల్లుల్లి రెబ్బలు.

తయారీ విధానంలోకి వెళితే.. ముందుగా పాలకూర తీసుకోవాలి. ఆకులను చిన్నగా కట్ చేసుకోని శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత శనగపప్పు శుభ్రంగా కడిగి నానబెట్టుకోవాలి. రేపు ఉదయం దోసెలు వేస్తాం అనుకుంటే, ఈ రోజు రాత్రి శనగపప్పులను నానబెట్టాలి.

తయారీ విధానంలోకి వెళితే.. ముందుగా పాలకూర తీసుకోవాలి. ఆకులను చిన్నగా కట్ చేసుకోని శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత శనగపప్పు శుభ్రంగా కడిగి నానబెట్టుకోవాలి. రేపు ఉదయం దోసెలు వేస్తాం అనుకుంటే, ఈ రోజు రాత్రి శనగపప్పులను నానబెట్టాలి. తర్వాత రోజు ఉదయం శుభ్రం చేసి పెట్టుకున్న పాలకూర, శనగపప్పు, అల్లం , జీలకర్ర, ఇంగువ, పచ్చి మిర్చీ అన్నీ వేసి కొన్ని నీళ్లు పోసి మంచిగా మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. అచ్చం దోసె పిండి మాదిరి మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఇందులో కొంచెం కొత్తిమీరు, ఉప్పు వేసి మంచిగా కలుపుకోవాలి. తర్వాత రోజు ఉదయం శుభ్రం చేసి పెట్టుకున్న పాలకూర, శనగపప్పు, అల్లం , జీలకర్ర, ఇంగువ, పచ్చి మిర్చీ అన్నీ వేసి కొన్ని నీళ్లు పోసి మంచిగా మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. అచ్చం దోసె పిండి మాదిరి మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఇందులో కొంచెం కొత్తిమీరు, ఉప్పు వేసి మంచిగా కలుపుకోవాలి. తర్వాత గ్యాస్ స్టవ్ ఆన్ చేసి, దోసె పాన్ పెట్టాలి. తర్వాత మనం ముందుగా మిక్సీ పట్టి పెట్టుకున్న పిండితో దోసెలు వేసుకోవాలి.

# పడిక్కల్ శతక జోరు.. వరుసగా రెండో సెంచరీ

- దేవ్‌దత్ రాణించిన గిల్, జైస్వాల్
- తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 300/5



శ్రీలంక పర్యటనలో అదరగొడుతున్న యువ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ (193 బంతుల్లో 12 ఫోర్లతో 117) సిరీస్‌లో వరుసగా రెండో శతకం బాదగా రెండో టెస్టులో తొలిరోజే భారత్ మెరుగైన స్థితిలో నిలిచింది. ఆదివారం నుంచి మొదలైన రెండో టెస్టులో పడిక్కల్ శతక ధమాకాతో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీ, యశస్వి జైస్వాల్ (53 బంతుల్లో 9 ఫోర్లతో 45), రవీంద్ర జడేజా (83 బంతుల్లో 4 ఫోర్లతో 43) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 85 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 300 పరుగులు చేసింది. లంక బౌలర్లలో అసిత ఫెర్నాండో (3/46) మూడు వికెట్లు పడగొట్టాడు.

### జైస్వాల్ దూకుడు

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు మంచి ఆరంభమే దక్కింది. గాలెలో విఫలమైన జైస్వాల్.. కొలంబోలో మాత్రం వన్డే తరహా ఆట ఆడాడు. తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో కూడిన వాతావరణంలో గతితప్పిన లంక బౌలర్లను బౌండరీలతో శిక్షించాడు. ఫోర్‌తోనే ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన అతడు.. లాహిరు ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. మరో ఎండ్‌లో రాహుల్ సైతం నిలకడగానే ఆడుతూ ప్రభాత్ జయసూర్య విసిరిన రెండో ఓవర్లో స్ట్రెయిట్ సిక్స్‌తో అలరించాడు. కానీ లాహిరు వేసిన 11వ ఓవర్లో.. కీపర్ డిక్‌వెలాకు క్యాచ్ ఇవ్వడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. రాహుల్ నిష్క్రమించినా జైస్వాల్ దూకుడు తగ్గలేదు. ఫెర్నాండో వేసిన 17వ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన అతడు.. ఆఖరి బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

### పడిక్కల్, గిల్ నిలకడ

గాలె టెస్టుతో జట్టులో తన విలువను చాటిచెప్పే ఇన్నింగ్స్ ఆడిన పడిక్కల్.. కొలంబోలోనూ అదే ఆటతో టీమ్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునేలా సత్తాచాటాడు. కెరీర్‌లో నాలుగో టెస్టు ఆడుతున్న అతడు.. వ్యక్తిగత స్కోరు 0, 1 వద్ద ఉండగా లంక ఫీల్డర్లు క్యాచ్‌లు జారవిడవంతో వచ్చిన అవకాశాన్ని రెండుచేతులా సద్వినియోగం చేసుకున్నాడు. జైస్వాల్ ఔట్ అయ్యాక పడిక్కల్, గిల్ ద్వయం ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించింది. లంక సారథి ధనంజయ పదే పదే బౌలర్లను మార్చుతూ ఇరువైపులా దాడి చేయించినా ఈ జోడీ అనవసరపు షాట్లకు పోకుండా నిలకడగా ఆడింది. 88/2తో భోజన విరామానికి వెళ్లొచ్చిన టీమిండియా.. ఆ తర్వాత క్రమంగా ఈ జోడీ జోరు పెంచడంతో స్వేచ్ఛగా పరుగులు రాబట్టింది. 90 బంతుల్లో పడిక్కల్, 99 బంతుల్లో గిల్ అర్ధ శతకాలు పూర్తయ్యాయి. అయితే టీ విరామానికి ముందు అసిత.. గిల్‌ను ఔట్ చేసి పర్యాటక జట్టును మరోసారి దెబ్బకొట్టాడు. గిల్, పడిక్కల్ మూడో వికెట్‌కు 120 రన్స్ జోడించారు. 2019లో పుజారా-రహానే (111) తర్వాత మూడో వికెట్‌కు శతక భాగస్వామ్యం నమోదవడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

### బాధ్యతగా శతకం బాది..

గిల్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రిషభ్ పంత్ (3)కు లాహిరు ఓవర్లో వేసిన షార్ట్‌బాల్ అతడి చేతికి బలంగా తాకడంతో అసౌకర్యానికి గురై రిటైర్డ్ హర్ట్‌గా వెళ్లిపోయాడు. దీంతో జట్టును గట్టెక్కించే బాధ్యతను భుజానికెత్తుకున్న పడిక్కల్.. జడేజాతో కలిసి మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. జడ్డూ అండతో శతకం దిశగా సాగిన ఈ కర్నాటక కుర్రాడు.. డ్రింక్స్ విరామం తర్వాత ప్రభాత్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదాడు. ఆఖరి బంతిని లాంగాన్ దిశగా పంపి ఈ సిరీస్‌లో వరుసగా రెండో సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సందర్భంగా 2019 తర్వాత భారత్ ఆవల టెస్టు ఆడుతూ మూడో స్థానంలో వరుసగా రెండు శతకాలు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. 2019లో పుజారా.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు సాధించాడు. శతకం తర్వాత పడిక్కల్.. నువాంత బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయి పెవిలియన్ చేరాడు. పడిక్కల్, జడ్డూ ఐదో వికెట్‌కు 74 రన్స్ జతచేశారు. 80వ ఓవర్ అనంతరం కొత్తబంతిని తీసుకున్న లంక.. ఆఖర్లో జడేజానూ ఔట్ చేసి భారత్‌ను దెబ్బకొట్టింది. అయితే ధృవ్ జురెల్ (7 బ్యాటింగ్), ఈ టెస్టుతో అరంగేట్రం చేసిన సారాన్ష్ జైన్ (4 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా చూసుకున్నారు.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 85 ఓవర్లకు 300/5 (పడిక్కల్ 117, గిల్ 50, అసిత 3/36, లాహిరు 1/38)**



# అమ్మాయిలదీ అదే కథ

హాకీ ప్రనపంచకప్‌లో భారత మహిళల జట్టు ప్రస్థానం ముగిసింది. నెదర్లాండ్స్ చేతిలో పురుషుల జట్టు ఓటమి బాధ మరువక ముందే అమ్మాయిల పోరాటమూ రెండో దశలోనే ఆగిపోయింది. పూల్ ‘ఈ’లో భాగంగా ఆడిన మూడు మ్యాచుల్లో రెండు డ్రా చేసుకుని ఒకదాంట్లో ఓడిన సలీమ సేన.. ఆదివారం ఆస్ట్రేలియాతో గేమ్‌నూ డ్రాగానే ముగించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి సెమీస్‌కు చేరాలన్న 52 ఏండ్ల నిరీక్షణకు తెరదించాలని యత్నించిన భారత్‌కు మరోసారి నిరాశే ఎదురవగా ఆస్ట్రేలియా సెమీస్‌కు అర్హత సాధించింది. మ్యాచ్‌లో పలుమార్లు పెనాల్టీ కార్నర్‌లు లభించినా వాటిని గోల్స్‌గా మలచడంలో రెండు జట్లూ విఫలమయ్యాయి. ఇదిలాఉండగా ఇప్పటికే సెమీస్ ఆశలు గల్లంతైన వేళ భారత పురుషుల జట్టు నేడు అర్జెంటీనాతో కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీ సెమీస్ రేసులో నిలవాలంటే ఇతర సమీకరణాలకు తోడు హర్మన్‌ప్రీత్ సేన ఈ మ్యాచ్‌లో భారీ గోల్స్ తేడాతో విజయం సాధించాల్సి ఉంది.



# 750 బంతుల్లోనే.. బంగ్లాపై ఆసీస్ ప్రతీకార విజయం

## రెండు రోజుల్లోనే ముగిసిన టెస్టు

సొంతగడ్డపై బంగ్లాదేశ్ చేతిలో ఎదురైన అవమానకర ఓటమికి ఆస్ట్రేలియా బదులు తీర్చుకుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇరుజట్ల మధ్య రెండు రోజుల్లోనే ముగిసిన సెకండ్ టెస్టులో ఆసీస్.. ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి 750 బంతుల్లోనే ముగిసిన మ్యాచ్‌లో దిగ్గజ పేసర్ మిచెల్ స్టార్క్ పది వికెట్ల ప్రదర్శన (10/51)తో బంగ్లాను బెంబేలెత్తించాడు. మొదటి రోజు బంగ్లా 64 రన్స్‌కే ఆలౌట్ అవగా కంగారూలు తొలి ఇన్నింగ్స్‌లో 210 పరుగులు చేశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన శాంతో సేన.. స్టార్క్ (4/39) విజృంభణకు తోడు కమిన్స్ (3/10), లియాన్ (3/25) ధాటికి 95 రన్స్‌కే చాపచుట్టేసింది. ఈ టెస్టును ఆసీస్ గెలవడంతో సిరీస్ 1-1తో డ్రాగా ముగిసింది.

# క్రికెట్‌కు కర్ణ్ శర్మ వీడ్కోలు



భారత లెగ్‌స్పిన్నర్ కర్ణ్ శర్మ అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టీమిండియా తరఫున నాలుగు (1 టెస్టు, రెండు వన్డేలు, ఒక టీ20) మ్యాచ్‌లు మాత్రమే ఆడిన 38 ఏండ్ల కర్ణ్.. ఆదివారం రిటైర్మెంట్ ప్రకటన చేశాడు. జాతీయ జట్టులో అంతగా గుర్తింపు రాకపోయినా ఐపీఎల్‌లో మాత్రం మూడు జట్ల తరఫున ట్రోఫీలు గెలిచిన ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు. 2016 (హైదరాబాద్), 2017 (ముంబై), 2018 (చెన్నై) సీజన్లలో భిన్న జట్లకు ఆడినా హ్యాట్రిక్ ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆటగాడిగా అతడు గుర్తింపుపొందాడు. 2021లో విజేతగా నిలిచిన చెన్నై జట్టులోనూ కర్ణ్ సభ్యుడిగా ఉన్నాడు.

# నిత్యకు స్వర్ణం

ఒడిషాలో జరిగిన 52వ జూనియర్ నేషనల్ అక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్ శ్రీ నిత్య సాగి స్వర్ణంతో సత్తాచాటింది. మహిళల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్ ఫైనల్‌లో నిత్య.. 2 నిమిషాల 24.59 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి పసిడిని గెలుచుకుంది. ఈ పోటీల్లో కర్నాటక స్విమ్మర్లు ప్రియాన్ని (2:29.13), మీనాక్షి (2:31.99) వరుసగా రజత, కాంస్యాలు సాధించారు. పురుషుల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లోనూ తెలంగాణ కుర్రాడు సుహాస్ ప్రీతమ్ మైలారి (2 నిమిషాల 6.62 సెకన్లు) కాంస్యం నెగ్గాడు.





# మధుబాలగా మారేందుకు?



బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ప్రకటించిన నాటినుంచీ.. మధుబాలగా మెప్పించే హీరోయిన్ ఎవరు? అనే ప్రశ్న బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ పాత్రలో ఫలానా హీరోయిన్ నటించనున్నదంటూ పలు హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. అయితే.. చివరకు మధుబాల పాత్రకు ‘దురంధర్’ బ్యూటీ సారా అర్జున్‌ని ఎంపిక చేసినట్టు సమాచారం. నటన, హావభావాలు, డ్యాన్స్ మూమెంట్స్, శరీరక భాష.. ఇలా అన్ని విషయాల్లోనూ మధుబాలను తలపించేందుకు సారా కఠినంగా శ్రమిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటున్నదట. సంజయ్‌లీలా భన్సాలీ సినిమాలు ఎంత గ్రాండియర్‌గా ఉంటాయో తెలిసిందే. ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తుండగా, జస్మీత్ కె.రీన్ దర్శకత్వం వహిస్తున్నారు.

# హాలీవుడ్ సినిమాలను తలదన్నేలా.. మహేష్ బాబు ‘వారణాసి’ కోసం రాజమౌళి మాస్టర్ స్కెచ్



‘బాహుబలి’, ‘ఆర్ఆర్ఆర్’ సినిమాలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు దర్శక ధీరుడు రాజమౌళి. ఇప్పుడు ఆయన సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి ‘వారణాసి’ అనే సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ మూవీ గురించి ఒక ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ‘బాహుబలి’తో ప్రపంచ సినీ ప్రేమికుల దృష్టిని ఆకర్షించారు దర్శక ధీరుడు రాజమౌళి. ఇక ‘ఆర్ఆర్ఆర్’తో ఆయన క్రేజ్ మరింత పెరిగిపోయింది. క్రిస్టోఫర్ నోలన్ వంటి దిగ్గజ దర్శకులు సైతం రాజమౌళి టేకింగ్, మేకింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడీ స్టార్ డైరెక్టర్ టాలీవుడ్ సూపర స్టార్ మహేష్ బాబుతో కలిసి వారణాసి అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పుడు ఈ సినిమాను హాలీవుడ్‌ను మించి మరో మెట్టు పైకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు జక్కన్న. అదేంటంటే.. రాజమౌళి తన ‘వారణాసి’ చిత్రాన్ని ప్రపంచంలోని 50 భాషల్లోకి డబ్ చేస్తున్నారు, అది కూడా ఏఐ సహాయం లేకుండానే! సాధారణంగా జక్కన్న తన సినిమాల కోసం ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం, అలాగే అత్యుత్తమ సాంకేతిక నిపుణులను ఉపయోగించుకుంటారు. ఇప్పుడు వారణాసిని కూడా అలాగే తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా భాగం పూర్తి చేశారు జక్కన్న.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020